# Crime News దిక్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, మార్చి 12, 2025 | సంపుటి - 20 | సంచిక 161 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం





### యూపిఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే యోచన

న్యూఢిల్లీ : యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోడీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం.

2లో

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల




హైదరాబాద్ : ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

## ఆగమైపోతున్న.. తెలంగాణ రైతన్న

### నీళ్లు లేక..కరెంట్ రాక వ్యవసాయం అధోగతి

### మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కెటిఆర్



**కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్లులేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాథులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు.**

హైదరాబాద్ : అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు

2లో

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

### ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం

### అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు

### ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



హైదరాబాద్ : బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజిష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు.

మిగతా 2లో

## హైదరాబాద్‌లో రోడ్డెక్కిన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

### మార్కెట్ ధరలకూ భూ పరిహారం చెల్లించాలని డిమాండ్

### నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం ముందు ధర్నా

హైదరాబాద్ : ట్రిపుల్ ఆర్‌లో భూములు కల్పోతున్న బాధితులు హైదరాబాద్‌లో రోడ్డెక్కారు. తమను రోడ్డున పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లో ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు ఆందోళనకు దిగారు. భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలంటూ బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని నేషనల్ హైవే

2లో

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

### దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన

### గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం

### కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ములుగు : తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ..

మిగతా 2లో



## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

### కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ : రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి – భువనగిరి – చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం

2



## నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

### అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం

### ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం

### బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ : మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

### గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

### అత్యాచారాలు చేసి తప్పించుకకోవడం కుదరదు

### ఆడబిడ్డలకు రక్షణగా శక్తి యాప్ తీసుకొచ్చాం

### వివేకా హత్య వెనక అసలు కోణం అప్పుడు అర్థం కాలే

### తానెప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను

### అసెంబ్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు..ఇక చెల్లవని..రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని.. అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు.**

అమరావతి : భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాలన్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫొటో పెట్టి.. నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు.

2లో

# మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇప్పటికే జీఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావాదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

# నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

# ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

## హైదరాబాద్ హబ్సీగుడాలో ఘటన

హైదరాబాద్ : అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని, మధుమేహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్వకుర్తి లో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాపై ఇసి స్పందన

## సమస్యలు తెలియచేయాలని పార్టీలకు సూచన

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే ఇసి దిద్దుబాటు చర్యలకు దిగింది. పార్లమెంట్‌లో కూడా సోమవారం విపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా, గుర్తింపు కార్డుల అంశంపై ప్రశ్నలు లేవనెత్తాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించి.. ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీనికి సహకరించాలంటూ రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చింది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని కోరింది. అందుకు సంబంధించి రాజకీయ పార్టీలకు సూచనలిచ్చింది. ఎన్నికల ప్రక్రియను మరింతగా బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షుడు, సీనియన్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీల సీనియర్ నేతలు అందించే కీలక సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది. పార్టీలతో సీఈవో, డీఈవో, ఈఆర్‌వోలు సమావేశం కావాలని.. ఆ సమయంలో వారు అందించే సమస్యలు, కీలక సూచనలను స్వీకరించి దానిపై నివేదిక ఏర్పాటు చేసి కమిషన్‌కు సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. వివిధ రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఈసీ స్పందించింది. ఆయా స్థాయిలో పరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తాజాగా కోరింది.

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని ఆయన కుండబద్దలు కొట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి.. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు.. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు.. ఇలాంటివి సహించేది లేదు.. చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి.. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం.. శక్తి యాప్ అందరూ ఇన్స్టాల్ చేసుకోవాలి.. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి.. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి.. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్.. శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు. మహిళల్లో చైతన్యం తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. శక్తి యాప్ అత్యంత శక్తివంతంగా రూపొందించామన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ సైతం రికార్డు అవుతుందని చెప్పారు. ఇలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ కోరుతున్నామన్నారు. శక్తి యాప్‌కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా టీడీపీ క్యాడర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతో కీలకమన్నారు. గత వైసీపీ ప్రభుత్వహయాంలో గంజాయి.. డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై అప్పట్లో అధికార వైసీపీని ప్రశ్నిస్తే.. పవిత్ర ఆలయాలుగా భావించే టీడీపీ కార్యాలయలపై దాడులు చేశారని వివరించారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాలో కూడా గంజాయి పడకుండా చూడాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ద్వారా గంజాయి డ్రగ్స్ అరికడతామన్నారు. అందుకోసం ఇప్పటికే ఈగల్ టీమ్‌నూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించారు. అయితే గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు రౌడియిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించని స్పష్టం చేశారు. తమ పిల్లలపై.. ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# హైదరాబాద్‌లో రోడ్డెక్కిన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

అథారిటీ ఆఫ్ ఇండియా రిజినల్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ విలువ రూ.5 కోట్లకు పైగా ఉంటే ప్రభుత్వం రూ.20 లక్షలు మాత్రమే చెల్లిస్తోందని...తమ భూములకు మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడేళ్ళ నుంచి న్యాయం చేయాలని అన్ని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించు కోవడం లేదని ఆర్ఆర్ఆర్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు . మున్సిపాలిటీల మధ్యలో నుంచి కాకుండా ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. వరంగల్ హైవే కోసం, కాళేశ్వరం కాలువల నిర్మాణానికి, ఎలక్ట్రిసిటీ హైటెన్షన్ టవర్స్ కోసం, యాదగిరి గుట్ట రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే తమ భూములు తీసుకుందన్నారు. అభివృద్ధి పేరుతో మళ్లీ తమ భూములను లాక్కుంటే వ్యవసాయం ఎలా చేసుకోవాలని..ఎలా బతకాలని ప్రశ్నించారు. భూముల కోల్పోతున్న బాధిత రైతులకు ప్రత్యామ్నాయం చూపి..సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ట్రిపుల్ ఆర్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా ప్రభుత్వం ట్రిపుల్ నార్త్ పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన భూసేకరణ పూర్తయింది. 161.518 కిలోమీటర్ల( ట్రిపుల్ ఆర్ నార్త్) రోడ్డును రూ.7104.06 కోట్లతో నిర్మిస్తున్నారు.1వ ప్యాకేజీ: గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు 34.518 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ. 1529.19 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు మెయింటెనెన్స్ చేయాలి. 2వ ప్యాకేజీ: రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ వరకు 26 కిలోమీటర్ల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1114.80 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మెయింటెనెన్స్ చేయాలి.3వ ప్యాకేజీ: ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1184.81 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి. 4వ ప్యాకేజీ: ప్రజ్ఞాపూర్ నుంచి రాయగిరి వరకు 43 కిలోమీటర్లు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని 1728.22 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మెయింటెనెన్స్ చేయాలి. 5వ ప్యాకేజీ: రాయగిరి నుంచి తంగడ్ పల్లి వరకు 35 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1547.04 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి ఈ క్రమంలో ఇప్పటకిప భూసేకరణ మొదలయ్యింది. తమకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని రైతులు హెచ్చరించారు.

# పాక్‌లో ప్రయాణికులతో రైలు కిడ్నాప్

## బలూచీ తీవ్రవాదుల దుశ్చర్య

## సైనిక చర్యకు దిగితే ప్రయాణికులను లేపేస్తామని హెచ్చరిక

లాహోర్ : పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్‌ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఎ÷-గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

# గద్దర్ అవార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన

## 13 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామిన వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవార్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఎంట్రీలను ఆహ్వానించింది. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తాజాగా స్పష్టత ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2013 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వేడుకలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఇవే కాకుండా తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విభాగాల్లోనూ ఈ అవార్డులను ప్రదానం చేయాలని భావిస్తోంది. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణలు రాసిన వారికి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ సినిమా రంగంలో అసాధారణ సేవలు అందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో కూడా ప్రత్యేక పురస్కారాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్‌రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయించింది.

# ఆగమైపోతున్న.. తెలంగాణ రైతన్న

కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు.

# కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

# రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# నటుడు పోసానికి భారీ ఊరట

## బెయిల్ మంజూరు చేసిన కర్నూలు కోర్టు

కర్నూలు : నటుడు పోసాని కృష్ణ మురళికి భారీ ఊరట లభించింది. కర్నూలు జే ఎఫ్ సీఎం కోర్టు మేజిస్ట్రేట్ పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు చేశారు. మంగళవారం ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లను దూషించిన కేసులో పోసాని అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 2024, నవంబర్ 14వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆదోని త్రీ టౌన్‌లో పోలీస్ స్టేషన్‌లో పోసానిపై జనసేన నేత రేణు వర్మ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో మార్చి 5వ తేదీ నుంచి పోసాని కర్నూలు జైలులో ఉన్నారు. సోమవారం పోసాని కస్టడీ పిటిషన్ ను మేజిస్ట్రేట్ డిస్మిస్ చేసింది. తాజాగా బెయిల్ మంజూరు చేసింది. . బెయిల్ పిటిషన్ పై సుదీర్ఘ వాదనల తరువాత నిన్న తీర్పు రిజర్వు చేసింది మేజిస్ట్రేట్. మరోవైపు ప్రభుత్వ న్యాయవాదులు బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకించారు. పోసానిని మరింత విచారించాల్సి ఉందని, దూషణల వెనుక ఎవరు ఉన్నారో తేలాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిన్ననే కస్టడీ పిటిషన్ డిస్మిస్ చేసింది.

# గండిపేట వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

## ఒక విద్యార్థి మృతి...మరో నలుగురుకి తీవ్ర గాయాలు

## వీరంతా ఎంజిఐటి విద్యార్థులుగా గుర్తింపు

హైదరాబాద్ : నగర శివారులోని గండిపేట మూవీ టవర్స్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందగా, హేమసాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. ఎంజీఐటీ కాలేజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు కారులో నార్సింగి నుంచి నియోపోలీస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట నియో పోలీస్ సర్కిల్ ఆటోస్టాండ్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది . అతివేగంగా వచ్చి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టడంతో కారు నాలుగు పల్టీలు కొట్టి తుక్కుతుక్కయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా ఎంజీఐటీ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ అని సమాచారం. గండిపేట్ లోని కాలేజీ నుంచి హైదరాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. మితి మీరిన వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో బాధితుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతుంటే

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుంది


## •బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్, మార్చ్ 11(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని , గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు పనులను గంగా డి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను, ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహాంల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామపంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నాయని , గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయన్నారు. ఉపాధి హామీ పనులతోనే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు , వీధి దీపాలు , మరుగుదొడ్లు , డంపు యార్డ్ , పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగు తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరుగ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు, ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలన్నారు. గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను, మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, ఆదిరెడ్డి పెద్ది మల్లారెడ్డి,గొడుగు వినోద్ శ్రీనివాస్, యాదవ్ దాసరి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి,సిహెచ్ కొండల్ రెడ్డి, ముత్యాల రవీందర్ తిరుమల్, తిరుపతిరెడ్డి, హరీష్, ఉట్ల కుమార్ మహంకాళి శ్రీనివాస్ పోలువదలు, భూతు అధ్యక్షులు కర్రె నాని ,మోటం శ్రీనివాస్, పుదారి అనిల్ కర్ర రమణారెడ్డి, కొలి పాక శ్రీనివాస్, గూడపు శివ ప్రశాంత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భూమి పై కన్నేసి టేకు చెట్ల ధ్వంసం

## - చట్టపరంగా చర్యలు ఉంటాయి తహసిల్దార్



**ధర్మారం,మార్చి,11 (ది క్రైమ్ న్యూస్):** చిన్న ఎన గుట్ట టేకు చెట్లను ధ్వంసం చేశారు ప్రభుత్వ భూమి పై కన్నేసి అక్రమంగా కబ్జా చేయటానికి టేకు వనం సుమారు 2 వేల చెట్లను ధ్వంసం చేసిన వ్యక్తి పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితీ పిర్యాదు మేరకు అధికారులు మోఖా పై తనిఖీలు నిర్వహించి జరిమానా విధించినప్పటికి మళ్ళీ భూమి చదును చేసి ఏ విధంగానైనా పట్టా పాస్ బుక్ పొందాలని చూస్తున్నాడు. పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 273 గల చిన్న ఎన గుట్ట కు కమ్యూనిటీ ప్లాంటేషన్ లో భాగంగా టేకు చెట్లు నాటడం జరిగింది. మండలంలో రెవెన్యూలో వీఆర్ఏ గా ఉన్నప్పుడు విధులు నిర్వర్తిస్తున్న వ్యక్తి ప్రభుత్వ భూమి పై కన్నేసి టేకు వనం ను ధ్వంసం చేశాడు సంబంధిత అధికారులు హెచ్చరించిన కూడా భూమిని చదును చేయటం జరిగింది.ఇంకేముంది అంతా నా ఇష్టం అనుకున్నాడేమో ఇంతలో రెవెన్యూ అధికారులు అక్కడి భూమి సర్వే నిర్వహించి భూమి అక్రమంగా కబ్జా చేసినందుకు హెచ్చరిక నోటీసు జారీ చేశారు. ఏది ఏమైన రెవెన్యూ అధికారులు హెచ్చరిక నోటీసులు ఇవ్వటం ద్వారా భూ అక్రమ దారులకు కొంత వణుకు మొదలైందని ప్రజలు అనుకుంటున్నారు. తహసిల్దార్, ఎం.డి వకీల్ నర్సింగాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూముల సర్వే ఆధారంగా ఇప్పటికీ 230 మందికి భూ అక్రమణ దారులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. మా దృష్టికి వచ్చిన వాటిని పరిశీలించి చట్టరీత్య తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడటం మా బాధ్యత..

# మృతుడి భార్యకు బీమా చెక్కును అందించిన గాయత్రి బ్యాంక్



**కేశవపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలకేంద్రానికి చెందిన కెన్నరసారం తిరుపతి అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు.తిరుపతి కరీంనగర్ లోని గాయత్రి బ్యాంక్ లో ఖాతాదారుడు కావడంతో బ్యాంకు సిబ్బంది ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి చేతుల మీదుగా లక్ష రూపాయల భీమా చెక్కును తిరుపతి భార్య వెంకటలక్ష్మికి మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ గొట్టె అశోక్, సీనియర్ ఆఫీసర్ వేముల విష్ణువర్ధన్, జూనియర్ ఆఫీసర్ ఉల్లంగుల అనిల్, బ్యాంకు అడ్వకేట్ కొరిమి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొడిసల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న బిజెపి నాయకులు సుగుర్తి జగదీశ్వర చారి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో మంగళవారం బీజేపీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి స్థానిక నాయకులతో కలిసి పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పాడి పంటలు, పశు సంపదతో పాటుగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని కోరుకున్నట్లు సుగుర్తి జగదీశ్వర చారి తెలిపారు.కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షులు గీకురు మల్లయ్య, గోదనం సాయిలు,స్థానిక బీజేపీ నాయకులు గొల్ల గణేష్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామెర రవి,వెంకటేష్, కందుకూరి వెంకటేష్, అరుకాల సత్తయ్య, పాములగారి రాజ్ కుమార్, గొల్ల శ్రీనివాస్, బీనపల్లి రాజయ్య, కందుకూరి నరేందర్, దేవరాజ్, కొలిపాక మల్లేశం,స్వామి, కొలకాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకం రైతులకు లేదు

## - బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ రైతు సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం ఒక ప్రకటనను జారీ చేశారు. రైతుబంధు, రైతు రుణమాఫీ కోసం ప్రతిరోజూ రైతు వేదికలు, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న చిన్నకారు రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందనే నమ్మకం రైతులకు లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఏడాది గడిచినా ఒక పంటకైనా రైతుల ఖాతాలో ఇచ్చిన హామీ మేరకు డబ్బులు వేయకుండా హామీలను నీరుగార్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును రైతులు గమనిస్తున్నారన్నారు. మొక్కజొన్న పంట దళారుల పాలౌతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తుందని తక్షణమే ప్రతీ మండలానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మరో పది పదిహేను రోజులైతే వరికోతలు ప్రారంభమౌతుండగా ఇప్పటివరకు బోనసే వేయలేదని అసలు ప్రభుత్వానికి రైతుకు బోనస్ ఇవ్వాలన్న ఉద్దేశం ఉందో లేదో రైతులకు తెలపారన్నారు. రైతులకు ఇవ్వాల్సిన వ్యవసాయ పరికరాలను సబ్సిడీ ద్వారా అందించకుండా దారి మళ్లిస్తూ మోసం చేస్తున్న కాంగ్రెస్ కు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రైతులకు అండగా ఉంటూ బిజెపి తరుపున పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# రిలే నిరాహారదీక్షకు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి సంఘీభావం




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో మండల రాజకీయ జెఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...... మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత రెండేళ్ల క్రితం ఒక సంకల్పంతో బిఆర్.అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహలను మాజీ ఎమ్మెల్యే రసమయి ఏర్పాటు చేయగా వాటిని ఆవిష్కరించకుండా ఒక ఉన్నతాధికారి అడ్డుకోవడం వల్లే సమస్యకు పరిష్కారం దొరకడం లేదని ఆరోపిస్తూ విగ్రహల ముసుగులు తొలగించి ఆవిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, పొన్నం అనిల్,పాశం అశోక్ రెడ్డి,గుజ్జుల ప్రణీత్ రెడ్డి,చింతం శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బూట్ల శ్రీనివాస్ దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు.జేఏసి కన్వీనర్ లు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి,వంతడుపుల సంపత్,అంబాల సతీష్ లతో పాటుగా వివిధ పార్టీ లకు చెందిన సీనియర్ నాయకులు సముద్రాల లక్ష్మణ్, పార్నంది జలపతి, ఉప్పులేటి రాజు,తాటిపెల్లి సంపత్,కొయ్యడ మురళి,గాజ సాగర్,అలువాల కూమార్,కామెర వెంకటేష్, మాతంగి రాజమల్లు, కొమ్ము సంపత్,గొల్లపెల్లి మల్లేశం గౌడ్ ,మేకల మహేష్,పబ్బ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లో 11/6 కెనాల్ పనులకై రైతులు చేస్తున్న నిరాహార దీక్షలో మంగళవారం బిజెపి మండలాధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, తంగళ్ళపల్లి మండలాధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ..... కెనాల్ పనులకు సంబంధించి ఫైనాన్స్ క్లియరెన్స్ త్వరగా చేసి పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేసి రైతుల పక్షాన బిజెపి ఖచ్చితంగా పోరాడుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇటికాల రాజు, నాగుల శ్రీనివాస్, సిలువేరు ప్రశాంత్, అమ్ముల అశోక్, దండ వేణి రజనీకాంత్, తుమ్మనపల్లి కమలాకర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ రాజు గౌడ్






**ముత్తారం.మార్చి.11.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో మంగళవారం సిఐ రాజు, ఎస్సై గోపతి నరేష్ గ్రామస్తులకు సీసీ కెమెరా, మూడనమ్మకాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రాజు,ఎస్సై గోపతి నరేష్ మాట్లాడుతూ సీసీ కెమెరాలను అమర్చడం వలన చైన్ స్నాచింగ్, దొంగతనాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టవచ్చని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు.రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో అంటరానితనం, మూడనమ్మకాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరగాళ్ల వలలో పడద్దని అన్నారు. మండలంలో షీటీం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని అత్యవసరమైతే 100 కి డయల్ చేయాలని అన్నారు. యువత గంజాయి,డ్రగ్స్ కు అలవాటుపడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 169 ర్యాంకు సాధించిన దివ్యశ్రీ

**ధర్మారం,మార్చి,11 (ది క్రైమ్ న్యూస్):** గ్రూప్ 2 ఫలితాల్లో కాలేశ్వరం జోన్ మహిళా విభాగంలో ర్యాంకు 2 సాధించిన ధర్మారం రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ దివ్యశ్రీ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం తహశీల్దార్కా ర్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దివ్య శ్రీ గ్రూప్.2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 169 వ ర్యాంక్ కాళేశ్వరం జోన్ మహిళ విభాగం లో 2 వ ర్యాంక్ సాధించారు. డిప్యూటీ తహశీల్దార్ గా అవకాశం వస్తుందని ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎండీ. వకీల్ ఆధ్వర్యంలో దివ్య శ్రీ ను శాలువా తో ఘనంగా సన్మానించి. స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమం కార్యాలయం సిబ్బంది పాల్గన్నారు.



# జ్యోతిరావు పూలే వసతిగృహాన్ని తనిఖీ చేసిన మహిళా కమిషన్ రాష్ట్ర చైర్పర్సన్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ వసతి గృహాన్ని మంగళవారం మహిళా కమిషన్ రాష్ట్ర చైర్పర్సన్ నేరెళ్ల శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై విద్యార్థులను అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా నేరెళ్ల శారద మాట్లాడుతూ..... వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందుతున్నాయా లేదా ప్రభుత్వం అందించే సౌకర్యాలను విద్యార్థులకు అందించడంలో ఏమైనా లోపాలు ఉన్నాయో తెలుసుకోవడం కోసం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. వసతి గృహంలోని గదులతోపాటు వంటగది,స్టోర్ రూం, మరుగుదొడ్లను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోగా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్నిరకాల సదుపాయాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారని చిన్న చిన్న పొరపాట్లను కూడా కనిపించగా చూడాలని సిబ్బందికి సూచించినట్లు నేరెళ్ళ శారద తెలిపారు.

# మతి స్థిమితం లేని వ్యక్తి బలవన్మరణం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లికి చెందిన పోలం అంజయ్య (53)అనే మతిస్థిమితం లేని వ్యక్తి మంగళవారం ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పోచంపల్లికి చెందిన పోలం అంజయ్యకు గత15 సంవత్సరాల క్రితం తన తల్లి మృతిచెందినప్పటి నుండి మతిస్థిమితం కోల్పోవడంతో ఆసుపత్రిలో చూపించి మందులు వాడుతున్నా కూడా మానసికంగా కోలుకోక పిచ్చిగా ప్రవర్తిస్తూ మంగళవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఇంటి సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందాడని మృతుడి కుమారుడు పోలం రఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

# సంపాదకీయం

## చట్టసభలను చులకన చేయడం తగదు !

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు. ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం. అటువంటి నియామకాలప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధీర్ రంజన్ చౌదరిని సంప్రదించింది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రతిపక్షనేత హోదా కావాలని జగన్ పట్టుబట్టడం అసమంజసం. తనకు దక్కదని తెలిసి కూడా ఆ హోదా కోసం ఆరాటపడటం హుందాతనం అనిపించు కోదు. సభలో మాట్లాడటానికి కేటాయించే సమయం రాజకీయ పక్ష సభ్యుల సంఖ్యాబలం మీద ఆధారపడి ఉంటుంది. మాట్లాడే హక్కు ప్రతి సభ్యుడికీ ఉంటుంది. ఎంతసేపు అనేది సభాపతి నిర్ణయం. ప్రతిపక్షనేత గనుక కచ్చితంగా ఇంత సమయం కేటాయించాలి అన్న నిబంధన ఏమీ లేదు. తనకు 40 శాతం ఓట్లు వేసిన ప్రజల పక్షాన పోరాడాల్సిన సమయంలో హోదా ఇవ్వలేదనే వంకతో అసెంబ్లీకి రాకపోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది కెసిఆర్, జగన్ ఇద్దరికీ వర్తిస్తుంది. సభకు ఎన్నికయ్యాక సమావేవాలకు హాజరు కావాల్సిందే. ప్రజల పక్షాన నిలబడాల్సిందే. అంతే తప్ప తమ మూర్ఖ వాదనలతో ప్రజలను చులకన చేయడం సరికాదు.

# బిజెపిలో అప్పుడే కదనోత్సాహం



### కాంగ్రెస్ లక్ష్యంగా రాజకీయ పోరాటం
### రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

హైదరాబాద్ : ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలు తమకే అనుకూలమన్న భ్రమలో కమలం నేతలు ఉన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రానికి చేయాల్సిన కేంద్ర సాయంపైనా వాదప్రతివాదనలు సాగుతున్నాయి. అలాగే రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమే నంటూ కమలం నేతలు ధీమాలో ఉన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయాయయని మరోవైపు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే రానున్న స్థానిక ఎన్నికలతో పాటు, జిహెచ్ఎంసిలు పాగా వేయాలని బిజెపి ఉవ్విళ్లూరుతోంది. ఈ ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. బిజెపికి కొత్త సారథిని ఎంపిక చేయాల్సి ఉంది. అప్పుడే పార్టీలో కొంత చలనం రాగలదని కూడా అంటున్నారు. ఈటెల, రఘునందన్ రావు, డికె అరుణల మధ్య పోటీ నడుస్తోంది. ఇందులో ఈటెల, అరుణలు ఆదినుంచి బిజెపి నేతలు కారన్నవ ఇషయం గుర్తించాలి. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అయితే బిజెపి, బిఆర్ఎస్ కలసినా కాంగ్రెస్‌ను ఏమీ చేయవని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్‌లో మీనాక్షి నటరాజన్ వచ్చాక మార్పు వస్తుందా అన్నది కూడా చర్చ సాగుతోంది. వీరిందరినీ ఒక్కతాటిపైకి తెస్తారా అన్నది చూడాలి. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెసను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబోతున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ఎ÷-లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళు న్నారు. అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభ స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంతమేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచుకోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి.

# శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

### 5కోట్ల నగదును స్వాధ్ధీనం చేసుకున్న అధికారులు

హైదరాబాద్ : శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రషీదులు ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్దారించారు.




# డంకీ మార్గంలో వెళుతూ మృత్యువాత

### గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతి

అహ్మదాబాద్ : అక్రమంగా అమెరికాకు దొడ్డిమార్గంలో వెళ్తున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్నప్పటికీ కొందరు దీనినే ఎంచుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో సహా డంకీ రూట్ లో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. మృతుడిని గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని వారు కోరడంతో తమ భూమిని విక్రయించి.. వచ్చిన రూ.కోటి చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం అతడు కుటుంబంతో సహా టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లాడు. అక్కడినుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో అతడికి మందులు లభించకపోవడంతో అనారోగ్యం తీవ్రమై కోమాలోకి జారుకొని మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.


# మెట్లు ఎక్కగానే ఇక అయ్యప్ప దర్శనం

### మార్పులకు శ్రీకారం చుట్టిన బోర్డు
### ఈనెల 15 నుంచి అమల్లోకి నిర్ణయం

తిరువనంతపురం : శబరిమల అయ్యప్ప ఆలయంలోని సన్నిధానంలో 18 పవిత్ర మెట్లను అధిరోహించిన వెంటనే భక్తులు నేరుగా స్వామి దర్శనం అయ్యేలా మార్పులు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) నిర్ణయించింది. ఈ మార్పును ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు విష్ణు పూజ జరిగే రోజుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ వెల్లడించారు. ఇది విజయవంతమైతే తదుపరి మండల మకరవిళక్కు సీజన్‌లోనూ దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. మెట్లను ఎక్కిన వెంటనే ప్రస్తుతం భక్తులను ఒక వంతెన మీదికి మళ్లిస్తున్నామని అక్కడ వారు కొంత సమయం క్యూలో వేచి ఉండి అనంతరం స్వామి దర్శనం కోసం మరోవైపునకు వెళ్తున్నారని ప్రశాంత్ చెప్పారు. ఈ పద్ధతిలో భక్తులకు కేవలం ఐదు సెకన్ల వరకే దర్శనభాగ్యం దక్కుతోందన్నారు. భక్తులు మెట్లు ఎక్కిన వెంటనే దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొత్త మార్పు కారణంగా ప్రతి భక్తునికి 20 నుంచి 25 సెకన్ల పాటు దర్శనం చేసుకునే వీలు కలుగుతుందన్నారు. అలాగే మెట్లు ఎక్కగానే స్వామి దర్శనం జరిగిందన్న అనుభూతి కూడా ఉంటుందని భావిస్తున్నారు. మెట్లు ఎక్కగానే దర్శనం కలగాలని మాలధారులు కూఆ కోరుకుంటున్నారు.

# పశ్చాత్తాప శ్రమ దినాలు

మానవుడు ఎంతటి మహనీయుడో, తప్పులు చేసి అంతటి బలహీనుడైపోతాడు కూడా. ఆ బలహీనత నుంచి మళ్లీ కోలుకోవాలి. తిరిగి శక్తిని పుంజుకోవాలి. ఇక్కడే ప్రతి మనిషీ తన మతాన్ని, దైవశక్తినీ ఆశ్రయిస్తాడు. ఈ ప్రక్రియలో భాగంగా ఒక్కో మతం ఒక్కో రకమైన నియమాలు సూచిస్తున్నది. క్రైస్తవ సమాజం నలభైరోజులపాటు క్రీస్తుకు శిలువ వేసిన సంఘటనలు ధ్యానించుకొంటుంది. శుభ శుక్రవారానికి కచ్చితంగా నలభై రోజుల ముందు నుంచే ఈ నియమాలు పాటిస్తారు. ప్రభువు మరణానికి సంబంధించి ఆయన ప్రజల కోసం పడిన పాట్లు ధ్యానించుకుంటారు. ఈ నేపథ్యంలో తాము చేసిన తప్పులు, పాపాలను తలుచుకుంటారు. అంటే అబద్ధాలు ఆడటం దగ్గర నుంచి ఇతరుల్ని మోసం చేయడం, హింసించడం, ద్వేషించడం, సోమరితనానికి అలవాటు పడి ఇతరుల శ్రమను దోచుకోవడం లాంటి దుష్కార్యాలను సంస్కరించుకుంటారు. ఇలాంటి పనులు ఇక మీదట చేయకూడదని మనసు మార్చుకొనే ప్రయత్నం చేస్తారు. తమ ప్రవర్తనను మార్చుకోవడానికి ప్రభువు బోధనలను స్మరించుకుంటారు. ఇందుకోసం ఈ నలభై రోజులను ఆధ్యాత్మికంగా గడిపే ప్రయత్నం చేస్తారు. క్రైస్తవ సమాజం ఈ నలభై రోజులను పశ్చాత్తాప శ్రమ దినాలుగా పేర్కొన్నది. ఈ కాలంలో క్రీస్తుకు దగ్గర కావడానికి కొంత శ్రమపూరిత జీవన విధానంతో, చిత్తశు ద్ధితో పాటించి తీరాలని నిర్ణయించుకొంటారు. ముఖ్యంగా విలాసవంతమైన ఆహారపానీ యాలకు దూరంగా ఉంటారు. సుఖసౌఖ్య భోగాల్ని తగ్గించుకుంటారు. త్యాగమయ జీవనాన్ని కొనసాగిస్తారు. ఉపవాసాలు ఆచరిస్తారు, ఉపదేశాలను వింటారు. జీవన విలువ తెలుసుకొని, జీవిత పరమార్థం సాధించుకోడానికి ప్రయత్నిస్తారు.



ఆధ్యాత్మికం

## మానవ శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైనవి

- సింగరేణి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పద్మ



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం, మంగళవారం కాలని కార్మిక కుటుంబాలకు స్థానిక సెక్టార్.3 డిస్పెన్సరి లో కిడ్నీ వ్యాదుల పట్ల అవగాహన కల్పించింది. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశాల మేరకు ఉదయం డిస్పెన్సరీ ఆవరణలో ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాఖ అధికారిని డాక్టర్ పద్మ పాల్గొని మాట్లాడుతూ.. మానవ శరీరంలో అన్ని అవయవాల కన్నా కిడ్నీలు (మూత్రపిండాలు) ముఖ్యమైనవి, మనం సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించడానికి ఇది ఎంతో కీలకమైన పాత్రను పోసిస్తాయన్నా రు. రక్తంలోని విష పదార్థాలను, వ్యర్థ పదార్థాలను ఎక్కువగా ఉన్న నీటిని తొలగిస్తాయని, రక్తాన్ని ఫిల్టర్ (శుద్ధి) చేస్తాయని పేర్కొన్నారు. రక్తపోటును నియంత్రిస్తాయని, ఎముకలు పటిష్టతను కాపాడుతాయని, ఎర్ర రక్త కణాల తయారీలో ముఖ్యపాత్రను పోసిస్తాయన్నారు. కిడ్నీలు సరిగ్గా పని చేయాలంటే నిత్యము వ్యాయామము, రక్తపోటు, గ్లూకోజుల నిలువలను స్థిరంగా ఉంచుకోవడం, ఉప్పు వినియోగం తగ్గిస్తూ.. పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నిరోధించాలని సూచించారు. అలాగే రోజుకు 4 నుంచి 6 లీటర్ల నీళ్లు త్రాగాలని, నొప్పి నివారణకు మందులు అధికంగా తీసుకోవద్దని సూచించారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండవ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవంగా పాటించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సానిటరి ఇన్స్పెక్టర్ రామకోటి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకారణంగా తొలగించారు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామ వసుంధర గ్రామైక్య సంఘమునకు వివోఏ గా పనిచేస్తున్న గొరిగే జయసుధ అనే నన్ను ఆకరణంగా తొలగించారని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలు కొంతమంది నేనంటే గిట్టని వారు ఫిర్యాదు చేశారని, పెద్దపల్లి డిఆర్డిఏ నుండి ఎలాంటి విచారణ చేయకుండానే విధుల నుండి తొలగించారని వివోఏ జయసుధ వాపోయారు. నేను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని ఆమె తెలిపారు. నేనంటే పట్టనీ వారు ఎలాంటి ఆధారం లేకుండా చేసిన ఆరోపణలు పరిగణించి నన్ను ఉద్యోగం నుండి తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏ నాలుగు నెలల జీతం రూ. 20 వేల పడగానే గౌతమి మండల సమైక్య అధికారి, ఏపిఎం పద్మ చెక్ బుక్స్ దగ్గర పెట్టుకొని రూ. 15 వేలు ఏదో స్కూటీ స్కీమ్ అని కలిమి స్వర్ణలత అనే మహిళకు ఫోన్ పే ద్వారా పంపించమని ఒత్తిడి చేసి ఐకెపి ఆఫీసులో ఏడుగురు మంది ఐకెపి ఎపిఎం పద్మకు తల రూ.15వేల కట్టడంతో ఏపిఎం పద్మకు స్కూటీ వచ్చిందని వివోఏ తెలిపారు. నా ఆరోగ్యం బాగా లేనందున నా డబ్బులు రూ.15 వేల నాకు కావాలని అడిగితే నన్ను డబ్బులు అడుగుతావని అని నన్ను టార్గెట్ చేసి నాపైన కోపంగా ఇవన్నీ చేస్తుందని పై అధికారులు వీటిపై విచారణ జరిపి నాకు ఉద్యోగం ఇప్పించాలని ఎలాంటి విచారణ కైనా నేను సిద్ధంగా ఉన్నానని వివోఏ జయసుధ తెలిపారు. పేద గిరిజన మహిళనైన నాపై అకారణంగా ఆరోపణలు చేస్తూ తొలగించిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఉద్యోగం మళ్ళీ ఇప్పించాలని ఆమె కోరారు.

## రాత్రికి రాత్రే బస్సు స్టాప్ మాయం...

- ఉన్నతధికారులకు పిర్యాదు
- కోమిరెల్లి సుధాకర్ రెడ్డి బిఆర్ఎస్ లీడర్





**కిసార, మార్చ్ 11, (ది క్రైమ్ న్యూస్):** రాత్రికి రాత్రే బస్సు స్టాప్ మాయం చేసిన దుండగులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు ఎస్వి నగర్ మెయిన్ రోడ్ విజయ హాస్పిటల్ గేట్ ప్రక్కన సుమారు 25 సంవత్సరాల నుండి ఉన్న బస్టాండ్ ను స్థానిక మున్సిపాలిటీ నుండి కానీ సంబంధిత ఏ డిపార్ట్మెంట్ ద్వారా కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యంగా రాత్రికి రాత్రే తొలగించిన విజయ హాస్పిటల్ యాజమాన్యం ఇట్టి విషయంపై స్థానిక కాలనీ వాసుల ద్వారా సమాచారం అందుకున్న బి ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు 9వ వార్డు మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనితసుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా బస్సు స్టాండ్ ను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బస్సు స్టాండ్ ను యాద తదంగా పునర్నిర్మించాలని ముందే వేసవి కాలం కావడంతో నిలువ నీడ లేక స్కూల్ పిల్లలు, కాలేజ్ విద్యార్థులు, మహిళలు, వయో వృద్ధుల బాధలు చెప్పలేనివి అని. తక్షణమే బస్సు స్టాండ్ నిర్మించని యెడల వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ ప్రజలం అందరం కలిసి కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపడుతామణి అలాగే సీడీ ఏం ఏ ఉన్నతధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, వీరా రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, మర్రి కొండల్ రెడ్డి, దుడికి ప్రభు కిరణ్, కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం.జే.జే.బి.వై పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- 436 రూపాయల ప్రీమియంతో 2లక్షల బీమా
- 18 నుంచి 50 సంవత్సరాల వయసు వారు ఈ పథకంలో చేరవచ్చు
- పి.ఎం.జే.జే.బి.వై పథకం క్రింద 2 లక్షల రూపాయల బీమా చెక్కును పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా 436 రూపాయల ప్రీమియం తో 2 లక్షల బీమా లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో పి.ఎం.జే.జే.బి.వై పథకం కింద సంబంధిత కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద గత 2 సంవత్సరాలలో పెద్దపెల్లి జిల్లా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బ్రాంచ్ ద్వారా 20 మందికి బీమా క్లెయిమ్ సెటిల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్నవారు సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లించి పి.ఎం.జే.జే.బి.వై లో చేరవచ్చని, 55 సంవత్సరాల వయసు వరకు ప్రీమియం రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. బీమా కట్టిన వారు సాధారణంగా 30 రోజుల తరువాత మరణిస్తే , ప్రమాదవశాత్తు 24 గంటల తరువాత మరణిస్తే దరఖాస్తు చేసుకున్న 5 పని దినాలలో రెండు లక్షల రూపాయల బీమా సొమ్ము అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పీ.ఎం.జే.జే.బి.వై ప్రీమియం చెల్లించిన నూనె రవి గుండెపోటుతో మరణించడంతో అతని సతీమణి నూనె లక్ష్మి కి డెత్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకున్న 5 రోజులలో బీమా సొమ్ము 2 లక్షల రూపాయలు ఈరోజు అందించామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రజలంతా పీ.ఎం.జే.జే.బి.వై పథకాన్ని వినియోగించుకోవాలని తప్పనిసరిగా ప్రీమియం చెల్లించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి



లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, ఇండియన్ పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్ ,మేనేజర్ మోహన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

- 4 బంగారు పతకాలు,2 వెండి పతకాలు సాధన
- జాతీయ స్థాయి కరాటే కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, మార్చి11 ( ది క్రైమ్ న్యూస్ )** జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు 2005లో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చ్ 9న పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్స్లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 4 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించారన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మూడు బంగారు పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులకు ఒక బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులకు రెండు వెండి పథకాలు వచ్చాయని తెలిపారు. జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు .

# నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

- కామన్ మెనూ డైట్ను కట్టుదిట్టంగా అమలు చేయాలి
- కూరగాయలు, పండ్లు, గుడ్ల నాణ్యత లేకపోతే వాడవద్దు
- రంగంపల్లిలోని మహాత్మజ్యోతిభా పూలే బీసి బాలికల గురుకుల పాఠశ్లాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ





**పెద్దపల్లి, మార్చి 11 ( ది క్రైమ్ న్యూస్ ):** ప్రభుత్వ గురుకులాల లో చదివే బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పెద్దపల్లిలోని రంగంపల్లి లో ఉన్న మహాత్మజ్యోతిభా పూలే బీసి బాలికల గురుకులాన్ని తనిఖీ చేశారు.బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,గురుకులంలో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. హాస్టల్ కు విద్యార్థుల కోసం వచ్చే గుడ్లు కూరగాయలు, పండ్లు, బియ్యం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. 2 రోజుల మించి గుడ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు ఫ్రెష్ గుడ్లు విద్యార్థులకు అందించాలని అన్నారు.బీసి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు విద్యార్థినులు పూర్తి స్థాయిలో సిద్ధం అయ్యేలా చూడాలని



అదనపు కలెక్టర్ తెలిపారు. గురుకులంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ మణీ దీప్తి, ఉపాధ్యాయినులు విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహాకారం

- యువత జాబ్ సీకర్ గా కాకుండా జాబ్ ప్రొవైడర్ గా మారాలి
- విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహాకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు జాబ్ చేసే ధోరణి నుంచి జాబ్ లు సృష్టించాలనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచి మనం పెరిగిన వాతావరణం ఒక మంచి జాబ్ దొరికితే లైఫ్ సెటిల్ అవుతుంది అని ఆలోచన మనకు ప్రేరేపిస్తుందని, వీ హబ్ ద్వారా యువతకు మరో వైపు గల అవకాశాలు, యువత ఆశయాలకు తోడ్పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో వినూత్న ఆలోచనలు చేసి యువత పెద్ద పెద్ద కంపెనీలను స్థాపించిందని తెలిపారు. స్విగ్గి, ఓయో, రాపిడో, ఓలా వంటి వివిధ కంపెనీలు చిన్న చిన్న ఆలోచనలతో ప్రారంభమ య్యాయని అన్నారు. యువత తనకు పరిమితులు విధించుకోవద్దని, మనం ఆలోచిస్తే సమాజంలో అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. చిన్న చిన్న ఆలోచనలతో వచ్చే యువతకు వీ హబ్ ద్వారా వివిధ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.మన చుట్టూ ఉన్న ఏదైనా సమస్య పరిష్కారానికి యువత ఐడియా తో వస్తే దాన్ని కాదే రూపం దాల్చేందుకు అవసరమైన ఫైనాన్స్ సపోర్ట్, మార్కెటింగ్, ప్రోడక్ట్ తయారీ వంటి వివిధ దశల్లో తోడ్పాటు అందించేందుకు వీ హబ్ పని చేస్తుందని అన్నారు. యువత ఆలోచనకు సపోర్ట్ చేసేలా వీ హబ్ లో ఎకో సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ, 2018 లో వీ హబ్ ను గ్లోబల్ ఎకనామిక్ సమ్మెలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సోషల్ ఇంపాక్ట్‌లో భాగంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ అందిస్తామని తెలిపారు. 17 నుంచి 23 వయసు మధ్యలో గల మహిళ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని అన్నారు. వీ హబ్ ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సోంత ఐడియా ఉన్న మహిళలకు సోంత వ్యాపార ఏర్పాటుకు అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడర్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమం

- కుల గణన నిర్ణయానికి విశ్వబ్రాహ్మణుల మద్దతు
- విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
- విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అద్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ 'మేము ఎంతో మాకు అంతా' అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం హర్షణీయమన్నారు.గత నాలుగు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు,జిల్లా గౌరవ అద్యక్షులు ముల్కల గోవర్ధన్ శాస్త్రీ,జిల్లా ప్రదాన కార్యదర్శి రామగిరి రాజమౌళి,వరంగల్ జిల్లా అద్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, పట్టణ అద్యక్షుడు నాగులమల్యాల ప్రసాద్, అబ్బోజు కోటయ్య, నూతి రవిందర్ చారీ, గర్రెపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ, కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి..!

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**కమాన్ పూర్, ది క్రైమ్ న్యూస్ మార్చి 11:** ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగం కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. విచల విడిగా నడుస్తున్న ఇసుక లారీలతో రహదారులు రక్తసిక్తంగా మారుతూ ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుక రావాణాను అరికాడుతామని నాడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఎందుకు నియంత్రించ లేకపోతున్నారని మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించారు. ఏరు దాటేదాకా ఓడ మల్లన్న ఏరు దాటకా బోడ మల్లన్న అనే సామెత చందంగా అధికారంలోకి రావడం కోసం అప్పుడు ఎక్కడ ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్లి రాజకీయ రాద్ధాంతం చేసినారు. మరి ఇప్పుడు అధికారంలో ఉన్న మీరు ఈ ఇసుక లారీల ప్రమాధాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో ఇసుక రీచ్ ల నుండి పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రతి నిత్యం వేలాది ఇసుక లారీలు నడుస్తున్నాయన్నారు. ఈ ఇసుక లారీల వల్ల రహదారి పై ప్రయాణం ప్రమాధకరంగా మారిందన్నారు. నీటితో నిండు కుండల కళకళలాడే గోదావరి నదిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎడారిగా మార్చిందన్నారు. ఎడారిగా మారిన గోదావరి నుండి 24 గంటలు ఇసుకను తోడేస్తూ.. ఇసుక బకాసూరులకు రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందన్నారు. ప్రక్కన ఉన్న పెద్దపల్లి నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే ఇసుక రీచ్ లు లేకుండా చేశారని, స్థానిక అవసరాలకు ఉపయోగ పడేలా చర్యలు చేపట్టారాన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలో ఇసుక రీచ్ లను రద్దు చేసి స్థానిక నియోజకవర్గం ప్రజల అవసరాలకు మాత్రమే ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు చోరువ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అప్పుడు ఇసుకను బీఆర్ఎస్ నాయకులు దోపిడీ చేస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించినవారు.. ఇప్పుడు ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో చెప్పగలరా.. అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విచ్చల విడిగా కొనసాగుతున్న ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తేనే.. ? రోడ్డు పై జరిగే ప్రమాధాలాకు ఆగుతాయని లేదంటే.. నిత్యం ప్రజలు అరిచేతిలో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన దుస్థితే నెలకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక బకాసూరులకు అండగా నిలుస్తోందా.. లేదా ప్రజల ప్రాణాలకు రక్షణగా చర్యలు తీసుకుంటుందా.. జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు కొయ్యడ కుమార్ యాదవ్, నాయకులు నీలం శ్రీనివాస్, సుధాకర్, దండే రమేష్ ఠాగూర్, తోట రాజ్ కుమార్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శెంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు





**పెద్దపల్లి, మార్చి 11 ( ది క్రైమ్ న్యూస్ ):** ఓదెల మండల కేంద్రంలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం కోసం 1 కోటి రూపాయల నిధులతో మరియు ఇందుర్తి, కోమిర గ్రామాలల్లో ఏస్సీ సబ్ ప్లాన్ కింద 30,00,000/- లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు శెంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,చీకట్ల మొండయ్య,మాజీ సర్పంచ్ మహేందర్,బోడగుంట శంకర్, పడాల రాజు, కంకణాల భాస్కర్ రెడ్డి, రజినీకాంత్, గోపు నారాయణ రెడ్డి, సాంబమూర్తి, వీరయ్య, సంపత్ రెడ్డి, గోప సది, నాగపూరి రవి,చింతం కుమారస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ వెనుక భాగంలో శుభ్రపరచడం, జోన్-టు లో నీటి పైప్ లైన్ కొరకు తవ్విన గుంతలు పూడ్చి, నల్లా కనెక్షన్లు తిరిగి ఇవ్వడం, క్వార్టర్స్ కు సున్నం, రంగులు వేయించడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్టీ-టు క్వార్టర్స్ పైభాగంలో మరమ్మతులు చేయించడం. అడ్రియాల లాంగ్ వాల్ గని ఉద్యోగులకు లాంగ్ బూట్లు ఇప్పించడం, లాకర్స్ సౌకర్యం కల్పించడం, అడ్రియాల లాంగ్ వాల్ గని లో క్యాప్ ల్యాంప్స్ విడిభాగాలను అందుబాటులో ఉంచడం, సబ్ స్టేషన్, ఫ్యాన్ హౌస్, ఫిల్టర్ బెడ్ లకు సెక్యూరిటి గార్డులను నియమించడం, ఓసిపి-టు లో గ్రేడర్స్, డోజర్స్ ను అందుబాటులో ఉంచడం, జి.యం కార్యాలయానికి వివిధ సేవల కోసం వస్తున్న విశ్రాంత ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, మరుగు దొడ్లను నిర్మించడం, అడ్రియాల లాంగ్ వాల్ నుండి వకీల్ పల్లి గని రహదారిలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, ఓసిపి-వన్ , ఓసిపి-టు లో గత మూడు సంవత్సరాలకు సంబంధించి జనరల్ మజ్దూర్ (హెమ్), ఇ.పి. హెల్పర్, గ్రీజర్ పదోన్నతులు కల్పించడం, సెంటినరీ కాలనీలోని మార్కెట్ సెంటర్, తెలంగాణ సెంటర్ లలో బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘువ, భాస్కర రాజు, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి. హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు, అధికారులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, యం.వి. ఎన్.ఎ.చంద్రశేఖర్, కె.వి.రామారావు, మతీన్ హుస్సేన్, పాల్గొన్నారు.

# కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** సింగరేణి సంస్థలో ప్రవేశపెట్టనున్న ఇ-ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థలోని వివిధ గనుల, విభాగాల కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ. క్లబ్ నందు కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం సీనియర్ ప్రోగ్రామర్ కె.శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ-ఆఫీస్ విధానాన్ని రూపొందించారని, ఈ విధానం ద్వారా నోట్ ఫైళ్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని వారు అన్నారు. అంతేకాకుండా ఈ పద్దతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్లో భద్రంగా పొందు పరచ బడతాయని, ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.వి.టి.సి. మేనేజర్ సుజీత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలం బాటలో విద్యుత్ అధికారులు

**-100 కే.వి ట్రాన్స్ఫార్‌ను ప్రారంభించిన ఎస్.ఈ, డీ.ఈ**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కె. మాధవరావు మంథని డివిజన్ డీ.ఈ వి.ప్రభాకర్ పొలం బాటలో పాల్గొని, రైతులతో ముచ్చటించారు. ఓవర్ లోడ్ తగ్గించడానికి ఈ ప్రాంతంలో నూతన వంద కే.వి ట్రాన్స్ఫార్ ను ఎస్.ఈ, డి.ఈ లు కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతాగా ఫ్యూజ్ వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవీసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కే.మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కే.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ నాగరాజు, లైన్ మెన్ లు ఏ శ్రీనివాస్, బి శివకుమార్, ఏ.ఎల్.ఎం లు రమేష్, ప్రభాకర్, అన్ మ్యాన్ లు జి చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి

**మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎప్రిల్ 15న 1975 సం"లో ఇంటర్మీడియట్ చదువుకున్న బ్యాచ్ వారి స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. మంగళవారం మంథని పూర్వ విద్యార్థి యువత కార్యాలయంలో చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పోరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్ని ఎప్రిల్ 15 వ తేదీన నిర్వహించే స్వర్ణోత్సవాల పోష్టర్లను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు మూడున్నర దశబ్దాల అపూర్వ సమ్మేళనం జరిగిన వైభవం గూర్చి వక్తలు ప్రశంషించారు. 250 మంది చదువుకున్న ఆనాటి విద్యార్థులు స్వర్ణోత్సవాలలో కుటుంబ సభ్యులతో హజరు కావాలని నిర్ణయించారు.విద్యార్థి లోకం నాటి నుండి వర్తమాన దశ వరకు సామాజిక స్రవంతి మేళావించేలా తగు కార్యాక్రమం కార్యాచరణ కు క్యాలెండరు ఈ వారంలో ఆవిస్కరించ నున్నామన్నారు. ఈ సమావేశంలో కోమురోజు శ్రీనివాస్, అంబటి నర్సింగరావు, బోగోజు శ్రీనివాస్, షరీఫోద్దీన్, నారమల్లకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** ప్రణయ్ హత్య కేసు విషయంలో నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రేమికులు ప్రణయ్ అమృతల చిత్రపటాలను ప్రదర్శిస్తూ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో కులాంతర వివాహం చేసుకున్న ప్రణయ్ ని అతికిరాతకంగా హత్య చేశారని ఇట్టి విషయంలో జిల్లా కోర్టు సంచలన తీర్పునిస్తూ ఏ-1 నిందితుడు మారుతి రావు, గతంలోనే ఆత్మహత్య చేసుకున్నాడని ఏ-2 నిందితునికి ఉరిశిక్ష విధిస్తూ మిగతా ఆరుగురి నిందితులకు యావజీవ శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందని ఇట్టి తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కోర్టు తీర్పు కులదూరంకారులకు చెంప పెట్టని ఇప్పటికైనా వారికి కనువిప్పు కలుగాలని కోరారు. అదే విధంగా గతంలో మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో మంథని మధుకర్ ప్రేమ వ్యవహారంలో పరువు హత్యకు గురయ్యాడని రీ పోస్టుమార్టం రిపోర్టును కోర్టు బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రఘోత్తం రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకాల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాబు రవి, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మంథని లింగయ్య,కాంగ్రెస్ నాయకులు బూడిద తిరుపతి, బెజ్జంకి దిగంబర్, అజీమ్ ఖాన్, షరీఫ్ ఉద్దీన్, నాయకులు ఇరుగురాల ప్రసాద్, లు పాల్గొన్నారు.

## స్కూటీతో సహా కాలువలో పడి మృతి



గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్): మల్కాపూర్ శివారులోని మురుగునీటి కాలువ పడి గ్రామానికి చెందిన మానాల వెంకటేష్ (47) మంగళవారం మృతి చెందాడు. పని కోసం స్కూటీపై వెళ్తున్న వెంకటేష్ ప్రమాదవశాత్తు స్కూటీతో సహా కాలువలో పడిపోయి చనిపోయాడు. మృతుని భార్య మానాల స్వప్న వచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**• గరీబోల్ల కళలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుసాధ్యం • పెద్దపల్లి పట్టణంలోని ఆర్. కే గార్డెన్స్‌లో సీ.ఎం.ఆర్.ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని గరీబోల్ల కళలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుసాధ్యమవుతాయని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్‌లో మంగళవారం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 471 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు ?1.27/- (కోటి ఇరవై ఏడు లక్షల డెబ్బై ఏడువేల ఐదు వందల) రూపాయలు చెక్కులను, పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 86 మంది కల్యాణలక్ష్మి, షాది ముభారక్ ?86,60,034/- లక్షల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్, నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 15 నెలల కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం 4,300 ఫైళ్లు ప్రభుత్వానికి పంపగా 6 కోట్ల 90 లక్షల 62 వేల రూపాయల విలువగల 2,590 చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అలాగే నిమ్స్ లో ఉచిత వైద్యం కోసం 190 మందికి ఎల్ ఓ సి లు ఇప్పించినట్టు తెలిపారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ముగ్గురు ఆర్తో డాక్టర్లు పని చేస్తున్నారని తెలిపారు. గత పాలకుల హయంలో ఒక నెలలో 300 నుండి 400 వరకు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఓపి 650 నుండి 800 వరకు, 60 నుండి 70 వరకు ఉన్న డెలవరీలు 200 వరకు పెరిగాయని అన్నారు. 50 పడకల ఆసుపత్రిని వంద పడకలకు అప్ గ్రేడ్ చేసుకున్నామని, నూతన భవనం నిర్మించిన తర్వాత ఇక్కడే ఎం ఆర్ ఐ సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో కొత్తగా గుండె వ్యాధి డాక్టర్ ను నియమించినట్టు తెలిపారు. పేదలందరికీ ఫ్రీ వైద్యం అందించాలన్నదే మా లక్ష్యం అని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి, డబ్బు వృధా చేసుకోకుండా, జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీతో మిత్తి కూడా మాఫీ కాలేదని ఎద్దేవ చేశారు. అలాగే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించామని, పెద్దపల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయల బోనస్ డబ్బు రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఆరు



మండలాలలోని ఆరు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించామని తెలిపారు. రానున్న కాలంలో దశల వారీగా ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పిఎసిఎస్ చైర్మన్ అల్లా సుమన్ రెడ్డి, చింతపండు సంపత్, నర్సింహా రెడ్డి,కదర్ల శ్రీనివాస్, మూల ప్రేమ సాగర్ రెడ్డి,గజేవేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, మార్కెట్ డైరెక్టర్లు మరియు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్‌బాబు ఇచ్చిన మాటకు కట్టుబడవా?

**• రెండు రోజులకే ఇసుక బంద్ చేస్తా అంటివి • 15 నెలలు గడిచినా లారీలను ఆపవయితివి • ఇంకెంత మంది ప్రాణాలు బలికావాలి? • బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుకను బంద్ చేస్తా అంటివి ఇచ్చిన మాటకు కట్టుబడవా అని మంత్రి శ్రీధర్‌బాబును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలను రెచ్చగొట్టి మీ తాతముత్తాతల ఆస్తి ఇసుకను బీఆర్ఎస్ నాయకులు కొల్లగొడుతున్నరు అంటివి మరి ఇప్పుడు ఈ ఇసుక ఎవరి ఆస్థి, ఇప్పుడు ఎవరు కొల్లగొడుతున్నరని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీల మాదిరిగానే మంథని ప్రజలను మభ్యపెట్టేందుకు తాము గెలిచిన రెండు రోజుల్లోనే లారీలను ఆపేయిస్తా అని పదిహేను నెలలు గడిచినా ఇంకా ఎందుకు ఆపడం లేదని ఆయన ప్రశ్నించారు. మహదేవ్‌పూర్ నుండి కమాన్‌పూర్ వరకు ఇసుక లారీలు మరణమృదంగం మోగిస్తుంటే నిత్యం వరుస ప్రమాదాలతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మాపూర్‌లో, అడవి సోమన్‌పల్లిలో, కాటారం మండల కేంద్రంలో, రామయ్యపల్లెవద్ద వరుస ప్రమాదాలు చోటుచేసుకోగా సోమవారం కమాన్‌పూర్ వద్ద జరిగిన ప్రమాదంలో పోలీసుల కళ్ల ముందే కల్వచర్లకు చెందిన దొంతుల వాణి అక్కడికక్కడే మృత్యువాత పడిందన్నారు. ఇంకెంత మంది ప్రాణాలు బలైతే ఇసుకను బంద్ చేస్తారని, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అక్కడ మానేరులో ఒక్కటంటే ఒక్క క్వారీ కూడా నడవకుండా చర్యలు చేపడితే ఆ పని మీకెందుకు సాధ్యపడటం లేదని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం ఇసుక క్వారీలను బంద్ చేసి ఇసుక రవాణా ఆపకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు బుద్ది చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, నాయకులు కన్నూరి శ్రీశైలం, దామెర శ్రీనివాస్, మాచీడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**• రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**







**శామీర్ పేట, మార్చ్ 11 (ది క్రైమ్ న్యూస్):** ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లలో రూ.43.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసారు. మంగళవారం రామంతపూర్ లో మెట్లగల్లీ లో సిసిరోడ్డు నిర్మాణ పనులకు, రజక, అంబేద్కర్ సేవా సంఘం నిర్మాణానికి, బాలకృష్ణా నగర్, కెటిఆర్ నగర్ లలో మురుగునీటి పైపు లైన్ లు వేయడానికి మంత్రి శంకుస్థాన చేసారు. అదేవిధంగా ఉప్పల్ లో భగాయత్ ఫేజ్-1 లో వాటర్ సప్లై సిస్టం, అభివృద్ధి మౌళిక సదుపాయాలు, సిసిరోడ్డు నిర్మాణ పనులు, మురుగునీటి కాలువ, సిసిరోడ్డు నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి, మేడ్చెల్, జిల్లా కలెక్టరు గౌతం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

## • బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ......రైతుల సమస్యలపై ప్రశ్నించినందుకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని సహకార సంఘాల చైర్మన్ ల పదవీకాలాన్ని ప్రభుత్వం పోడగిస్తే కొంతమంది బిఆర్ఎస్ చైర్మన్ లను ఎమ్మెల్యేను కలవలేదనే అక్కసుతో కేసుల పేరుతో తప్పించి వారిపై కక్షసాధింపు చర్యలను ఎమ్మెల్యే తోపాటు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు. సహకార సంఘాల విషయంలో రైతుల విషయంలో రాజకీయాలు చేస్తున్నారని ప్రత్రికల్లో వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రజా సమస్యలు తీర్చాలనే తప్ప కాంగ్రెస్ పై అవాకులు చవాకులు మాట్లాడే ఉద్దేశం బిఆర్ఎస్ కు లేదన్నారు. ఎమ్మెల్యే భజన చేయడం తప్ప ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేను ప్రశ్నించే తత్వం కింది స్థాయి నాయకులకు లేదని అర్థమైందని ఏ హోదా ఉండి ఎం మాట్లాడాలన్న ఇంగిత జ్ఞానాన్ని నాయకులకు ఎమ్మెల్యే నేర్పించాలని, ఎమ్మెల్యే ఏ రకమో నాయకులు అదే రకమని ప్రజలు అనుకుంటున్నారని ఈ విషయాన్ని కాంగ్రెస్ గుర్తించాలని సూచించారు. రసమయిపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ప్రజలకు తెలుసని, మ రెండు గుంటల భూమి 10లక్షలని కాంగ్రెస్ కార్యకర్తలే ప్రచారం చేశారని గుర్తు చేస్తూ పైసలకోసం పైరవీలు, దందాలు చేస్తున్నారనడాని ఊటూరు ఇసుక క్వారీయే నిదర్శనమని మట్టి, ఫ్లై యాష్,లాండ్ మాఫిల్లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ నాయకులకు తగి బుద్ధి చెప్తామన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధికి బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధికి చర్చకు సిద్ధమంటూ బిఆర్ఎస్ నిధులతో మంజూరైన వాటికే ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టాడని 26గ్రామాల్లో తాగునీరు లేక రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని ప్రజా సంక్షేమం మరిచి స్వలాభం కోసం కాంగ్రెస్ నాయకులు ప్రాకులాడుతున్నారని ఆరోపించారు. ప్రజాపాలన ద్వారా ఎంపికైన లబ్దిదారులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు.ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రాదని అదికార మదంతో మాట్లాడుతున్న మాటలు ప్రజలు గమనిస్తున్నారనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలే ఉదాహరణ అని విమర్శించారు. ఎమ్మెల్యేగా సాద్యమైన అభివృద్ధి పనులు రసమయి బాలకిషన్ చేసినందుకే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడని పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం నియోజకవర్గంలోనే ఉంటున్నాడని, కవ్వంపల్లి మూడు సార్లు ఓడగా ఎన్నికలప్పుడే నియోజకవర్గంలో కనిపించాడని తెలంగాణకోసం పోరాడిన రసమయి బాలకిషన్ పై వార్డు మెంబర్ స్థాయిలేనోళ్ళు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే బిఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. పార్టీలు ఏవైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేసిన నాయకులు ఉండేదని ఎమ్మెల్యేగా కవ్వంపల్లి గెలిచిన తర్వాత ఆ సంస్కృతి పోయి ఎమ్మెల్యే భజన చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకున్న నాయకుడే లేడని ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యలపై ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులను వెంటాడుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఇకనైనా బిఆర్ఎస్ నాయకులపై చిల్లర మాటలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అదికార ప్రతినిధి శాతరాజు యాదగిరి,ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నెల్లి మురళి, గుర్రం కిరణ్ గౌడ్, మల్లయ్య, అంజయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వైన్ షాపులను రద్దు చేయాలి

- బెల్ట్ షాపులు నడిపిస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలి
- బెల్ట్ షాపులకు మద్యాన్ని సప్లై చేస్తున్న వైన్స్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి
- ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేసిన సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మంగళవారం రోజున సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిబంధనలు పాటించని వైన్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని బెల్టు షాపులకు మధ్యల సప్లై చేస్తున్న యాజమాన్యం పైన, గ్రామాలలో పట్టణాలలో బెల్ట్ షాపులు నడుపుతున్న వారి పైన వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రామగుండం ఎక్సైజ్ సీఐ మంగమ్మ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మద్యం పాలసీలు మాత్రం మారడం లేదన్నారు విచ్చలవిడిగా వైన్ షాపులకు అనుమతులు ఇస్తూ బార్ షాపుల్లో నడిపిస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు. మెయిన్ రోడ్డు రహదారిలో పక్కనే వైన్స్ నడుపుతూ పర్మిట్ రూముల పేరు తోటి బార్ షాపులను మరిపించే విధంగా అన్ని రకాల వంటకాలు స్టాఫ్ వంటలు చేస్తూ కల్తిహారాన్ని అధిక ధరలకు అమ్ముతున్నారు సిగ్నల్స్ వద్ద కూడా పార్కింగ్ పెట్టుకుంటూ జనాలకు మహిళలకు తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్న అటు ట్రాఫిక్ వాళ్ళు అధికారులు పోలీసోళ్ళు పట్టించుకోవడం లేదు అన్నారు. గోదావరిఖని ఎన్టిపిసి రామగుండంలో అంతర్గాం మండలంలో ఇష్టా రాజ్యాంగా వైన్స్ బెల్ట్ షాపులు నడిపిస్తున్నారు వాటి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే మహిళా సంఘాలతోటి ప్రజాసంఘాల తోటి ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం అని అన్నారు. అంతర్గా%శీ% మండలంలో ప్రతి గ్రామములో కిరాణా షాపులు ఎక్కువ శాతం బెల్ట్ షాపులు నడిపిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని, అంతర్గాం మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్ ప్రతి గ్రామములో నడుస్తున్న బెల్ట్ షాపులకు మద్యాన్ని సప్లై చేస్తూ గ్రామాలలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్నారు అని, ప్రజలను దోచుకుంటున్నారు అని, తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు కోడిపుంజుల లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు మార్త రాధ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఆదేపు శంకర్ గొల్లపల్లి చంద్రయ్య గూడూరు వైకుంఠం తూళ్ళ శంకర్ జిల్లాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా స్వామివార్ల కళ్యాణం





**ధర్మపురి, మార్చి 11, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం శ్రీ యోగ, శ్రీ ఉగ్ర, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణముకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సతీసమేతంగా తెస్తున్నందున స్థానిక ఇసుక స్తంభం నుండి ఆలయం వరకు వారిని మేళ తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ అధికారులు అర్చకులు, వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి కళ్యాణముకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారి కళ్యాణమును తిలకించారు. స్వామి వారి కళ్యాణము గోధూలి సుముహూర్తమున, వేదపండితులు మంత్రోచ్చారణలు పఠించగా, వేలాది మంది భక్తులు కనులారా స్వామి వారి కళ్యాణము వీక్షించగా ముచ్చురి స్వామివార్ల కళ్యాణము అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులను వేద మంత్రాలతో ఘనంగా ఆశీర్వదించి స్వామివారి చిత్రపటం, శేష వస్త్రం, ప్రసాదం అందించారు. అనంతరం అన్నదానం ప్రారంభించిన ప్రభుత్వ విప్, కలెక్టర్ బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే వేలాదిమంది భక్తజనంకు స్థానిక ఓల్డ్ టీటీడీ ధర్మశాల లో రైస్ మిల్ యజమానులు, వర్తకులు, దాతల ఆధ్వర్యంలో 13 రోజులపాటు ఉచిత అన్నదానం నిర్వహిస్తారని ఆయనకు వివరించారు. ఈ అన్నదానం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ బి. సత్యప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి ప్రభుత్వ విప్ అడ్లూరి, జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. స్వామి వారి కళ్యాణములో వేలాదిమంది భక్తులు, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు మంజూరుపై ఎమ్మెల్యే కవ్వంపల్లి హర్షం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సందర్భంగా మానకొండూరు నియోజకవర్గంలోని యాదవులపల్లితో సహా 55పాఠశాలలకు 11వేల కోట్లు మంజూరు చేస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ ఉత్తర్వులు జారీ చేసినట్టుగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 119 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మించాలన్న లక్ష్యంతో తొలివిడతగా 55 నియోజకవర్గాల్లో గురుకులాల నిర్మాణం చేపట్టి ఒక్కో గురుకులానికి 200వందల కోట్ల చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. వీటిలో అడ్మినిస్ట్రేష్ బ్లాక్,అకాడమిక్ బ్లాక్, స్టాఫ్ క్వార్టర్స్, లైబ్రరీ, క్రీడా ప్రాంగణం, బాలురు, బాలికల హాస్టల్ బ్లాకులు బోధన, బోధనేతర సిబ్బందికి నివాస సముదాయాలు కూడా ఇందులో ఉంటాయని ఒక్కో భవన నిర్మాణానికి రూ. 135 కోట్లు , ఇతర అవసరాలు, పన్నులకై అదనంగా రూ.65కోట్లు కలిపి రూ.200 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.ఈ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గంలోని యాదవులపల్లిలో గురుకుల పాఠశాలకు 200 కోట్లు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి హర్షం వ్యక్తం చేస్తూ నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వం పేద పిల్లలకు విద్యను దూరం చేసిందనడానికి రాష్ట్రంలో 5 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడటమే నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా పేదలకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ నడుం బిగించి యంగ్ ఇండియా ఇండిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టిందని ప్రకటనలో తెలిపారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలి

- కార్మికులందరికీ సీఎం పిఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలి
- సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్టీ యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** సింగరేణి ఆర్ జీ వన్ డివిజన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వాలని డిమాండ్ తో ఈ రోజు ఆర్ జి-వన్ జీఎం లలిత్ కుమార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, రాష్ట్ర నాయకులు ఈ. నరేష్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నల్ల చట్టం అమలు చేస్తుందని కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే అతను చేసిన వేతనము నుండి 720/- రూపాయలు రికవరీచేయడంజరుగుతుందన్నారు.అదేవిధంగా కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల వేతనము నుండి రికవరీ చేయబడ్డ యజమాని నుండి జమ చేయబడ్డ సీఎం పీఎఫ్ లెక్కలు తెలియక కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి వీటి యొక్క లెక్కలను తేల్చి వెంటనే కార్మికులకు చిట్టీల రూపేనా ఇవ్వాలని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# బాధితుని కుటుంబానికి ఎల్ఓసి అందజేత

## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన బుర్ర రవితేజకి తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 85,000 ఎల్ఓసి ఇప్పించారు. మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన బుర్ర రవితేజ అనారోగ్య వైద్య చికిత్స కు సంబంధించిన (85,000ఎల్ఓసి ) నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 85 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఈ రోజు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దంపేట గ్రామానికి చెందిన బుర్ర రవితేజ కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికేట్లు - ఒక్కసారి అప్లై చేస్తే ఎన్నిసార్లైనా తీసుకోవచ్చని మీకు తెలుసా?

**మంథని ఆర్సీ ఇంచార్జ్ (ది క్రైమ్ న్యూస్):** మీ-సేవ కేంద్రాల ద్వారా పొందిన ఆదాయ, కుల ధ్రువపత్రాలు ఒక్కోసారి రెండో దఫా కూడా అవసరం అవుతాయి. ఆ టైంలో తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండానే 5 నిమిషాల్లోనే పొందవచ్చు. ఈ విషయం తెలియని చాలా మంది మళ్లీ మళ్లీ మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన టైం వృథా చేసుకుంటున్నారు. అలాంటి సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలు చూపించారు మీ-సేవ ఉన్నత అధికారులు. ఒకసారి పొందిన పత్రాలను సంవత్సరం లోపు ఎన్ని సార్లైనా రుసుం చెల్లించి తీసుకొనే వెసులుబాటును కల్పించారు. **ఎలా తీసుకోవాలంటే?:** తొలిసారి తీసుకున్న ఆదాయ, కుల ధ్రువపత్రాలకు సంబంధించిన రసీదుపై అప్లికేషన్ నంబర్ ఉంటుంది. రెండో సారి అదే ధ్రువపత్రం అవసరం అయినప్పుడు మీ-సేవ కేంద్రానికి వెళ్లి అప్లికేషన్ లేదా ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే గతంలో పొందిన ధ్రువపత్రాల సమాచారం కంప్యూటర్లో కనిపిస్తాయి. అప్పుడు చిరునామా, సెల్ఫోన్ నంబర్ నమోదు చేసి రూ.35 చెల్లిస్తే సరిపోతుంది. చిటికెలో ఆదాయ, కుల ధ్రువపత్రం మన చేతికి వచ్చేస్తుంది. సమయం ఆదా అవుతుంది.

# రెండు జిల్లాల ప్రజలకు తప్పిన రవాణా తిప్పలు

- ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 33 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు
- తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 11:** పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం ఖమ్మం పల్లి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వరకు డబుల్ రోడ్డు (ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం నిధులు కలుపుకొని)నిర్మాణానికి 33 కోట్ల 70 లక్షల నిధులు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. ముత్తారం మండలం ఖమ్మం పల్లి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వరకు గతంలో రోడ్డుకు నిధులు మంజూరు కాగా ఫారెస్ట్ క్లియరెన్స్ కు డబ్బులు లేక ఆగిపోవడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా భూపాల్ పల్లి వరకు రోడ్డు కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ నిధుల కోసం ప్రత్యేకంగా మంగళవారం జీవో నెంబర్ 113 ద్వారా 33 కోట్ల 70 లక్షలు నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. భూపాల్ పల్లి జిల్లాకు తాడిచెర్ల నుండి 42 కిలోమీటర్లు దూరాన్ని ఈ రోడ్డు ద్వారా దాదాపు 18 కిలోమీటర్లు లేదా 20 కిలోమీటర్ల లోపే చేరుకోచ్చని, ఖమ్మంపల్లి నుండి భూపాల్ పల్లి వరకు వయా తాడిచర్ల మీదుగా ఈ రోడ్డును మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మలహర్ రావు మండలంలోని తాడిచెర్ల తో పాటు అన్ని గ్రామాల ప్రజలు నాయకులు అభినందనలు తెలియజేశారు.

# స్పోర్ట్స్

# పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం అమలు

## మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా బుమ్రా



ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టీ20 లీగ్ 18వ ఎడిషన్ కోసం సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సిద్ధంగా ఉన్నాయి. కానీ, ముంబై ఇండియన్స్ డబుల్ దెబ్బను చవిచూసింది. ముంబై జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉండగా, ఇప్పుడు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటాడు. మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్‌కు హార్దిక్, బుమ్రా జట్టుతో ఉండరు. ఇటువంటి పరిస్థితిలో, ప్లేయింగ్-11 ఎలా ఉంటుంది, జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు అభిమానులను వేధిస్తున్నాయి. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనుంది. ముంబై ఇండియన్స్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని బిగ్ షాక్ తగిలింది. అంటే, తొలి మ్యాచ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆడడు. అందుకు గల కారణం హార్దిక్ పాండ్యాపై నిషేధం అమలులో ఉందన్నమాట. అందుకు గల కారణం, ఐపీఎల్ 2024తో ముడిపడి ఉంది. ముంబై జట్టు నిర్ణీత సమయం మేరకు బౌలింగ్ చేయడంలో విఫలమైంది. దీంతో పలుమార్లు ఇలా చేయడంతో థర్డ్ అంపైర్ ముంబై కెప్టెన్‌ను ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్ నుంచి నిషేధించారు. దీంతో హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్ ఆడడు. ఈసారి ముంబై జట్టులో ఓపెనింగ్ కోసం రోహిత్ శర్మ పేరును ఖరారు చేయనున్నారు. రోహిత్ భాగస్వామిగా విల్ జాక్స్ పేరు వినిపిస్తోంది. ర్యాన్ రికెల్టన్ కూడా ఓ ఆప్షన్. కానీ జాక్స్ అతని కంటే మెరుగ్గా ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఇంగ్లీష్ ఆటగాడు రోహిత్‌తో కలిసి ఓపెనింగ్ చేయగలడు. మిడిల్ ఆర్డర్- తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రాబిన్ మింజ్ ముంబై ఇండియన్స్ తరపున హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌లో ఆడకపోవడంతో, జట్టు ఆధిక్యం సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉండవచ్చు. సూర్య జట్టు తరపున మిడిలార్డర్‌లో కూడా బ్యాటింగ్ చేస్తాడు. దీనితో పాటు, ముంబై మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మను, వికెట్ కీపర్‌గా రాబిన్ మింజ్‌ను చేర్చుకోవచ్చు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌లో ఆడడు. ఇటువంటి పరిస్థితిలో, ముంబై ఇండియన్స్ తరపున ఆల్ రౌండర్ పాత్రలో నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్‌లకు కీలక బాధ్యత ఉంటుంది. వారిద్దరూ హార్దిక్ లాగా ప్రమాదకరమైన ఆల్ రౌండర్లు కాకపోయినా, ఎక్కడో ఒక చోట హార్దిక్ లేకపోవడాన్ని భర్తీ చేసే బాధ్యత వారిద్దరికీ ఉంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం ముంబై ఇండియన్స్ బౌలింగ్‌కు పెద్ద లోటు కావచ్చు. మొదటి మ్యాచ్‌లో బౌలింగ్ యూనిట్ గురించి మాట్లాడుకుంటే, కర్ణ్ శర్మ స్పిన్ బౌలర్‌గా ఉండగలడు. కాబట్టి దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్ , లిజార్డ్ విలియమ్స్ పేర్లను ఫాస్ట్ బౌలింగ్ దాడిలో చేర్చవచ్చు. ఈ బౌలర్లు మొదటి మ్యాచ్‌లో జట్టును ముందుకు తీసుకెళ్లడానికి ఆడతారు. దీనితో పాటు, ముజీబ్ ఉర్ రెహమాన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించవచ్చు. అతను విల్ జాక్స్ స్థానంలో రాగలడు. మొదటి మ్యాచ్ కి ముంబై ఇండియన్స్ ప్రాబబుల్ ప్లేయింగ్-11..నా

రోహిత్ శర్మ, విల్ జాక్స్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రాబిన్ మింజ్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, లిజాద్ విలియమ్స్, ముజీబ్ ఉర్ రెహమాన్ (ఇంపాక్ట్ ప్లేయర్).

## ముంబైకి చేరుకున్న రోహిత్ శర్మ

దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని గెలుచుకున్న భారత జట్టు స్వదేశానికి చేరుకున్నాక గ్రాండ్ వెల్‌కమ్ ఉంటుందని క్రికెట్ ప్రేమికులు భావించారు. గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన అనంతరం భారత్‌కు చేరుకున్న రోహిత్ శర్మ సారథ్యంలోని జట్టుకు ఏ లెవెల్ లో ఘన స్వాగతం లభించిందో అందరూ చూశారు. అయితే ఈసారి అలాంటి సీన్ రిపీట్ అయ్యే అవకాశమే లేదు. వుమెన్ ప్రీమియర్ లీగ్ ఉండటంతో సెక్యూరిటీ ప్రాబ్లమ్ తలెత్తుతుందని ఆటగాళ్లకు గ్రాండ్ వెల్కమ్ లభించడం లేదు. మరోవైపు మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ మొదలు కానుంది. దాంతో ఆటగాళ్లు తమ స్వస్థలాలకు వెళ్లి, వెంటనే ఐపీఎల్ టీమ్ తో కలిసి ప్రాక్టీస్ మొదలుపెట్టాల్సి ఉండటం మరో కారణంగా కనిపిస్తోంది. భారత జట్టు 12 ఏళ్ల తరువాత ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. భారత్ చివరగా ధోనీ కెప్టెన్సీలో 2013 ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది. పుష్కరం కాలం తరువాత భారత్ ఈ మెగా ట్రోఫీని కైవసం చేసుకోవడంతో ఆటగాళ్లకు ఘన స్వాగతం ఉంటుందుని క్రికెట్ లవర్స్ భావించారు. ముంబైలోని మెరైన్ డ్రైవ్, వాంఖడే స్టేడియంలో వారికి గ్రాండ్ రిసెప్షన్ లభిస్తుందని అంతా అనుకున్నారు. కానీ భారత ఆటగాళ్లు దుబాయ్ నుంచి వేర్వేరుగా బయలుదేరి స్వదేశానికి చేరుకుంటున్నారు. దుబాయ్‌లో జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టును విజేతగా నిలిపిన కెప్టెన్ రోహిత్ శర్మ స్వదేశానికి తిరిగొచ్చాడు. రోహిత్ శర్మ సోమవారం రాత్రి ముంబైకి చేరుకున్నాడు. టోర్నీ ఆసాంతం దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన రోహిత్ శర్మ మెరుపు ఆరంభాలు ఇచ్చి అంతే త్వరగా ఔటయ్యేవాడు. కానీ ఫైనల్లో మాత్రం జట్టు బ్యాటింగ్ బారాన్ని తన భుజాలపై మోశాడు. స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో రోహిత్ శర్మ (76) స్టంపౌట్ అయ్యాడు. కానీ తాను ఆడిన కెప్టెన్ ఇన్నింగ్స్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. శ్రేయాస్ అయ్యర్ (62 బంతుల్లో 48) కీలక ఇన్నింగ్స్ తో మరోసారి ఆకట్టుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. తద్వారా భారత జట్టు మూడో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను సాధించింది. అయితే ఈ ట్రోఫీని మూడోసారి నెగ్గిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది. రాష్ట్రపతి ముర్ము సైతం భారత జట్టుకు విషెస్ తెలిపిన సందర్భంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తాను వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం లేదని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. తమపై అసత్యాలు ప్రచారం చేయవద్దన్న హిట్ మ్యాన్.. దుబాయ్ తమకు హెూం గ్రౌండ్ కాదని, అభిమానుల మద్దతు పెరిగి హెూం గ్రౌండ్ గా మారిందన్నాడు. సమష్టి కృషితో కప్పు సాధించాం. తమకు మద్దతు తెలిపిన అందరికీ కెప్టెన్ ధన్యవాదాలు తెలిపాడు. రోహిత్ శర్మ ఇక ఐపీఎల్ మీద ఫోకస్ చేసేందుకు ముంబై చేరుకున్న రోహిత్ తన జట్టుతో చేరనున్నాడు.

## రిషబ్ పంత్ ఇంట్లో వివాహ వేడుకలు..

టీమిండియా స్టార్ క్రికెటర్లు ఉత్తరాఖండ్ లోని ముస్సోరీలో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ సోదరి సాక్షి పంత్ వివాహానికి



హాజరుకానున్నట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్ సోదరి వివాహ వేడుకలు మంగళవారం, బుధవారం ముస్సోరీని ఓ ప్రాంతంలో జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహానికి భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని హాజరుకానున్నారు. రిషబ్ సోదరి సాక్షి పంత్ వ్యాపారవేత్త అంకిత్ చౌదరిని వివాహం చేసుకోబోతోంది. దాదాపు తొమ్మిది సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత వీరిద్దరూ గత సంవత్సరం నిశ్చితార్థం చేసుకున్నారు. 2024 జనవరిలో లండన్ లో జరిగిన ఈ జంట నిశ్చితార్థ వేడుకకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కూడా హాజరయ్యారు. యూకేలో చదువుకున్న సాక్షి పంత్ సోషల్ మీడియాలో భారీగా ఫాలోవర్లను కలిగి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజేత అయిన భారత జట్టులో రిషబ్ పంత్ సభ్యుడిగా ఉన్నాడు. భారత్ ఫైనల్లో న్యూజిలాండ్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను గెలుచుకుంది. డిసెంబర్ 2022లో ఈ వికెట్ కీపర్-బ్యాటర్ ఒక ఘోర కారు ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నాడు. అనేక శస్త్రచికిత్సలు, సుదీర్ఘ కాలం తర్వాత క్రికెట్ లోకి తిరిగివచ్చాడు. భారత్ టీ-20 ప్రపంచ కప్ గెలవడంలో సహాయం చేశాడు. టెస్టుల్లోకి తిరిగి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 2024లో మ్యాచ్ విన్నింగ్ సెంచరీ చేశాడు అత్యధిక టెస్ట్ సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్ గా ధోని రికార్డును సమం చేశాడు. గత నవంబర్‌లో జెడ్డాలో 2025 ఐపీఎల్ మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ ను కొనుగోలు చేయడానికి పంజాబ్ కింగ్స్ నిర్ణయించిన రూ. 26.75 కోట్ల బిడ్ ను లక్నో అధిగమించింది. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ 2025లో రిషబ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ గా అధికారికంగా ప్రకటించబడిన సంగతి తెలిసిందే.

## ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును వరుణ్‌కే అందించేవాడిని


### టీమ్ఇండియా మాజీ క్రికెటర్? రవిచంద్రన్ అశ్విన్

మొదటి నుంచి చివరి మ్యాచ్? వరకూ ఎంతో అద్భుతంగా ఆడి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది రోహిత్ సేన. ఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రోహిత్ శర్మను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించగా, న్యూజిలాండ్ యంగ్ క్రికెటర్ రచిన్ రవీంద్రకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అయితే, ఈ విషయంపై టీమ్ఇండియా మాజీ క్రికెటర్? రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. రచిన్‌కు బదులుగా టీమ్ఇండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఈ అవార్డుకు ఎంచుకోవాల్సిందని ఆయన అభిప్రాయపడ్డాడు. రీసెంట్?గా తన యూట్యూబ్ ఛానల్ 'యాష్ కి బాత్'లో అశ్విన్, వరుణ్‌పై తన స్టైల్?లో ప్రశంసలు కురిపించాడు. "ఏదేమైనా, నా దృష్టిలో ఛాంపియన్స్ ట్రోఫీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' మాత్రం వరుణ్ చక్రవర్తే. తను టోర్నీ మొత్తం ఆడకపోవచ్చు. అయితే ఆడిన మ్యాచ్‌లో పెద్ద ఎఫెక్టే చూపించాడు. వరుణ్ లేకపోతే టీమ్ఇండియా గేమ్ మరోలా ఉండేదేమో! తను నిజంగానే ఓ 'ఎక్స్' ఫ్యాక్టర్. గ్లెన్ ఫిలిప్స్‌ను అతడు ఔట్ చేసిన విధానం అద్భుతం. నేనే జడ్జినైతే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును వరుణ్‌కే అందించేవాడిని. అందుకు అతడు కచ్చితంగా అర్హుడే" అని చెప్పుకొచ్చాడు.ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తున్న టైమ్?లో వరుణ్ చక్రవర్తిని ముందుగా తీసుకురావడంపై అశ్విన్ చేసిన పోస్ట్ విమర్శలకు దారితీసింది. ఆ విషయం ఇది తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, ఇదేం సరైన నిర్ణయం కాదంటూ ఆయన పేర్కొన్నాడు. ఇప్పుడు ఇలా మాట్లాడటం వల్ల పలువురు అభిమానులు అశ్విన్?పై నెట్టింట మండిపడుతున్నారు. ఈ క్రమంలో తన పోస్ట్‌పై అశ్విన్ తాజాగా క్లారిటీ ఇచ్చాడు. "నేను పెట్టిన ట్వీట్ కెప్టెన్సీ గురించి అని భావించడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే అభిమానుల పిచ్చితనం ఇది. వరుణ్‌ను ముందుగానే బౌలింగ్ అటాక్‌లోకి తేవాలని, న్యూజిలాండ్ ఆటతీరు మనపై ఎలా ఒత్తిడి తెచ్చిందో చెప్పడానికే నేను ఆ ట్వీట్ వేశాను" అని క్లారిటీ ఇచ్చాడు.

## జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఈ నెల మూడో వారంలో, 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ? మజాను ఆస్వాదించిన క్రికెట్ ప్రియులు, ఇప్పుడు ఐపీఎల్ కొత్త సీజన్‌పై దృష్టి పెట్టారు. క్రికెట్ అభిమానుల కోసం, ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో 100 రూపాయల రీఛార్జ్ ప్లాన్‌ను పరిచయం చేసింది. కొన్నాళ్ల క్రితం లాంచ్ అయిన ఈ కొత్త ప్లాన్ "డేటా ఓన్లీ" రీఛార్జ్ ప్యాక్. దీనిలో 100 రూపాయల రీఛార్జ్‌తో మీకు 5 జీబీ డేటా, 90 రోజుల జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ? లభిస్తుంది. డేటా ప్రయోజనాలతో కూడిన ఈ ప్యాక్ ప్రస్తుతం జియో రీఛార్జ్ ప్లాట్‌ఫామ్ లో అందుబాటులో ఉంది. జియో సినిమా %డ% డిస్నీం హాట్‌స్టార్ విలీనం తర్వాత, రిలయన్స్ జియో తన అన్ని రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి బేసిక్ జియో సినిమా బెనిఫిట్‌ను తొలగించింది. ఈ నేపథ్యంలో, మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే 18వ సీజన్ ఫీవర్‌ను మీరు మిస్ కాకూడదు అనుకుంటే జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ ప్యాక్ తీసుకుంటే 90 రోజులు చెల్లుబాటు గడువు ఉంటుంది. దీనిలో యూజర్‌కు మొత్తం 5 జీబీ హై స్పీడ్ ఇంటర్నెట్ లభిస్తుంది. 5 జీబీ పరిమితి అయిపోయిన తర్వాత కూడా డేటా అందుబాటులో ఉంటుంది. కాకపోతే, అప్పుడు ఇంటర్నెట్ వేగం 64







కేబీపీఎస్ కు పరిమితం అవుతుంది. జియో 100 రూపాయల ప్రీపెయిడ్ ప్లాన్‌ను బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. దీని ద్వారా మీరు స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టీవీలో 1080%జూ% రిజల్యూషన్‌లో 90 రోజుల పాటు కంటెంట్ చూడవచ్చు. ఇది అభిమానులకు బెస్ట్ ఆప్షన్ అవుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనిలో కాలింగ్ లేదా ఎస్ఎంఎస్ సౌకర్యం ఉండదు. జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో కూడిన ఈ కొత్త 'డేటా ఓన్లీ ప్యాక్'ను యాక్టివేట్ చేయడానికి, వినియోగదారులు బేస్ ప్లాన్ తీసుకోవాలి లేదా మీ ఫోన్‌లో ఇప్పటికే ఉండాలి. ఐపీఎల్ ప్రియుల కోసం మరో రెగ్యులర్ ప్లాన్ కూడాలో లిస్ట్ అయి ఉంది, దానిలోనూ జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ పొందొచ్చు. ఆ ప్లాన్ ధర 149 రూపాయలు, 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. దీనిలో కంటెంట్‌ను కేవలం ఒక్క పరికరంలో మాత్రమే చూడగలరు. ఇది ప్రీమియం ప్లాన్ కాదు కాబట్టి ప్రకటనలు కూడా ఉంటాయి. అయితే, 100 రూపాయల ప్లాన్‌లో, వినియోగదారులు స్మార్ట్‌ఫోన్ %డ% స్మార్ట్‌టీవీ రెండింటిలోనూ మ్యాచ్‌లను చూడొచ్చు. ఇంకా, జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమ్ అవుతున్న వెబ్ సిరీస్‌లు, సినిమాలను కూడా 1080పీ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. దీనితో పోలిస్తే, జియో హాట్‌స్టార్ సూపర్ ప్లాన్‌కు సమానమైన స్టాండ్ ఎలోన్ రీఛార్జ్ ప్లాన్ మరొకటి ఉంది, దాని ధర 299 రూపాయలు.



## లక్నోకు ఊహించని షాక్..

### గాయంతో దూరమైన మయాంక్ యాదవ్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసిన తర్వాత, ఇప్పుడు అభిమానులు ఐపీఎల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ ప్రారంభానికి ఇంకా ఎక్కువ రోజులు లేవు. ఒకవైపు ఈ టోర్నమెంట్ పట్ల అభిమానుల్లో విపరీతమైన ఉత్సాహం నెలకొనగా.. మరోవైపు చాలా మంది ఆటగాళ్లకు గాయాలతో జట్లకు సమస్యలను పెరిగాయి. గాయం కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లలో ఆడలేడని ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు మరో స్టార్ బౌలర్ గాయపడి ఐపీఎల్ మొదటి అర్ధభాగానికి దూరంగా ఉండవచ్చని వార్తలు వస్తున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ గాయం కారణంగా ఐపీఎల్ మొదటి అర్ధభాగంలో ఆడలేడు. , మయాంక్ యాదవ్ తన గాయం నుంచి ఇంకా కోలుకుంటున్నాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. గత ఏడాది అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అతను గాయపడ్డాడు. అప్పటి నుంచి పునరావాస ప్రక్రియలో ఉన్నాడు. మయాంక్ యాదవ్ ఎప్పుడు పూర్తిగా ఫిట్ అవుతాడో బీసీసీఐ ఇంకా చెప్పలేదు. కానీ, అతను అన్ని పారామితులను దాటినప్పటికీ, ఐపీఎల్ రెండవ సగం నాటికి మాత్రమే తిరిగి రాగలడని చెబుతున్నారు.

## నాకు రావాల్సిన గుర్తింపు రావడం లేదు

### టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ గెలిచినా.. తనకు రావాల్సిన గుర్తింపు రాలేదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. అయినా తాను హార్డ్ వర్క్‌ను కొనసాగించానని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ టైటిల్ గెలిచింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఆ జట్టు మెంటార్‌గా గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ గుర్తింపు లభించింది.కెప్టెన్‌గా టైటిల్ అందించినా.. శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దాంతో అతను ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి తమ కెప్టెన్‌గా నియమించింది. తాజాగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీలతో కలిసి కీలక భాగస్వామ్యాలను నమోదు చేశాడు. %జ%ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం చాలా సంతృప్తినిచ్చింది. నిజం చెప్పాలంటే.. ఇదో ఒక ప్రయాణం. నా జీవితంలోని ఈ దశలో నేను చాలా నేర్చుకున్నాను. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం నేను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాను. దాంతో నేను ఎక్కడ తప్పు చేశాను? ఏమి చేయాలా? నా ఫిట్‌నెస్ ఎంత మెరుగుపర్చుకోవాలి? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఒక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకొని నా శిక్షణను కొనసాగించాను. నేను మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్ పెట్టాను. దేశవాళీ క్రికెట్‌లో వరుసగా మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవడం ఎంత ముఖ్యమో నాకు తెలుసొచ్చింది. ఈ ఏడాది ఆరంభంలోనే నా సమస్యలను గుర్తించాను. ఈ విషమ దశ నుంచి నేను బయటపడిన విధానం, ఈ పరిస్థితులను నేను హ్యాండిల్ చేసిన తీరు.. మరీ ముఖ్యంగా నన్ను నేను నమ్ముకోవడం చాలా సంతోషాన్నిచ్చింది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.





## భోజనం చేశాక ఈ పనులు చేస్తున్నారా? అయితే డేంజర్!

ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాలు పాటించాలి. ఆహారాన్ని ఏ సమయంలో తినాలి? ఎంత మొత్తంలో తినాలి? తిన్న తర్వాత ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనేది ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలి. మనలో చాలామంది తిన్న తర్వాత ఏం చేయకూడదు అనేది తెలుసుకోకుండా ఏది పడితే అది చేస్తూ ఉంటాం. దీనివల్ల మన ఆరోగ్యం పాడవుతుంది. భోజనం చేశాక ఈ పనులు చెయ్యొద్దు భోజనం చేసిన తర్వాత మనం చేయకూడని పనులు చేస్తే అది మన జీర్ణ ప్రక్రియ పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే భోజనం తిన్న వెంటనే చేయకూడని కొన్ని పనులను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. భోజనం తిన్న వెంటనే చాలామందికి కాఫీ, టీ తాగే అలవాటు ఉంటుంది. ఇలా తిన్న తర్వాత కాఫీలు, టీలు తాగడం ఏమాత్రం మంచిది కాదు. %ూశ్రీంశీ =ఝుూ% "ఏ బ్లడ్ గ్రూప్ వారికి ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశం ఉందో తెలుసా?" భోజనం చేశాక నిద్రపోతున్నారా? ఈ విధంగా చేస్తే మన శరీరంలో మనం తీసుకునే ఆహారంలో ఉన్న పోషకాలు శరీరం గ్రహించే శక్తి క్షీణిస్తుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతారు. ఇక భోజనం చేసిన తర్వాత నిద్రపోతే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీని వల్ల అజీర్ణం, గుండెలో మంట, నిద్రలేమి వంటి సమస్యలు వచ్చి ఇబ్బంది పడతారు. ఇక చాలామంది భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగుతారు. ఇది కూడా మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే ఈ పనులతో డేంజర్ భోజనం చేసిన అరగంట తర్వాత నీళ్లను తాగితే మంచిది. తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆహారం జీర్ణం కావడానికి మన బాడీలో సహకరించే ఎంజైమ్స్ తక్కువగా ఉత్పత్తి అవుతాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా డైజెస్ట్ కాదు. ఇక చాలామందికి తిన్న తర్వాత స్నానం చేసే అలవాటు ఉంటుంది. ఇది కూడా ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే స్నానం చేస్తే రక్త ప్రసరణలో మార్పులు వస్తాయి. దీనివల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. భోజనం చేశాక స్నానం, వ్యాయామం మంచిది కాదు అజీర్ణం, కడుపుబ్బరం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి భోజనం చేసిన వెంటనే స్నానం చేయడం ఏమాత్రం మంచిది కాదు. ఇక భోజనం చేసిన వెంటనే వ్యాయామం కూడా చేయకూడదు. ఇది కూడా మన జీర్ణ వ్యవస్థ పైన ఎఫెక్ట్ చూపిస్తుంది. కనుక భోజనం చేసిన తర్వాత వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.౦

# హెన్నా వాడుతున్నారా ? నల్లని మెరిసే జుట్టు కావాలంటే ఇవి చేర్చండి!



జుట్టు సంరక్షణలో హెన్నా (మెహందీ) అనేది ఒక పురాతన , శక్తివంతమైన సహజ ఔషధం. ఇది జుట్టుకు అద్భుతమైన రంగును ఇవ్వడమే కాకుండా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా సహజంగా ఎరుపు-గోధుమ రంగును కలిగి ఉంటుంది. అయితే, కొన్ని సహజ పదార్థాలను కలిపితే, మీరు మీ జుట్టుకు కావలసిన నలుపు రంగును పొందవచ్చు. అంతేకాకుండా, ఈ సహజ హెన్నా ప్యాక్ మీ జుట్టుకు అదనపు మెరుపును కూడా అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన హెన్నాను ఉపయోగించడం మీ జుట్టు ఆరోగ్యానికి ఎల్లప్పుడూ ఉత్తమమైనది. నలుపు , మెరిసే జుట్టును సహజంగా పొందడానికి హెన్నా హెయిర్ ప్యాక్‌లో కలపాల్సిన ముఖ్యమైన పదార్థాల గురించి తెలుసుకుందాం.. ఉసిరికాయ (ఆమ్లా): ఉసిరికాయ జుట్టు సంరక్షణలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఉసిరికాయ జుట్టును నల్లగా చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. హెన్నాలో ఉసిరికాయ పొడిని కలపడం వల్ల, జుట్టు యొక్క సహజ నలుపు రంగు మరింత మెరుగుపడుతుంది. అంతేకాకుండా, ఉసిరికాయ జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చుండ్రును తగ్గిస్తుంది. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. హెన్నా ఎరుపు-గోధుమ రంగును ఇస్తే, ఇండిగో పొడి నీలి రంగును అందిస్తుంది. హెన్నా , ఇండిగో పొడిని కలిపి ఉపయోగించడం ద్వారా, మీరు మీ జుట్టుకు కావలసిన ముదురు నలుపు రంగును పొందవచ్చు. ఇండిగో పొడి జుట్టును రంగు వేయడమే కాకుండా, జుట్టును మృదువుగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు యొక్క ఆకృతిని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు చిట్లడాన్ని తగ్గిస్తుంది. కాఫీ పొడి: కాఫీ పొడి సహజంగా జుట్టుకు గోధుమ లేదా ముదురు గోధుమ రంగును ఇవ్వడానికి ఉపయోగిస్తారు. హెన్నాలో కాఫీ పొడిని కలపడం వల్ల, హెన్నా యొక్క ఎరుపు రంగు తటస్థీకరించబడుతుంది . జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. కాఫీ పొడి జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడానికి కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తుంది . జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, కాఫీ పొడి జుట్టుకు ఒక ప్రత్యేకమైన సువాసనను అందిస్తుంది. %ూశీషవతీవం దీఎ% టీ పొడి కషాయం (టీ డికాక్షన్): టీ పొడి కషాయం హెన్నా ప్యాక్ కోసం ఒక ముఖ్యమైన ద్రవ ఆధారం. సాధారణ నీటికి బదులుగా టీ పొడి కషాయాన్ని ఉపయోగించడం వల్ల, హెన్నా యొక్క రంగు విడుదల మరింత మెరుగుపడుతుంది . నలుపు రంగు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. టీ పొడి కషాయం జుట్టును నల్లగా చేయడమే కాకుండా, జుట్టుకు ఒక సహజమైన మెరుపును కూడా అందిస్తుంది. ఇది చుండ్రును తగ్గించడానికి మరియు, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. స్ట్రాంగ్ టీ డికాక్షన్ కోసం బ్లాక్ టీ లేదా కాఫీ టీ పొడిని ఉపయోగించవచ్చు.నిమ్మరసం: నిమ్మరసం హెన్నా ప్యాక్‌లో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది హెన్నా యొక్క రంగు విడుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ హెన్నా ఆకుల నుండి రంగును సమర్థవంతంగా విడుదల చేస్తుంది, ఇది జుట్టుకు మరింత ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. అంతేకాకుండా, నిమ్మరసం చుండ్రును తగ్గించడానికి, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందిస్తుంది. అయితే, నిమ్మరసం సున్నితమైన చర్మం కలిగిన వారికి చికాకు కలిగించవచ్చు, కాబట్టి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించండి. హెన్నా హెయిర్ ప్యాక్ తయారీ విధానం: ఒక ఇనుప పాత్రలో హెన్నా పొడిని తీసుకోండి. మీకు జుట్టు పొడవును బట్టి హెన్నా పొడి మొత్తాన్ని నిర్ణయించుకోండి. అందులో ఉసిరికాయ పొడి, ఇండిగో పొడి, కాఫీ పొడిని కలపండి. మీరు ఎంత నలుపు రంగును కోరుకుంటున్నారో దాని ప్రకారం ఈ పొడుల మోతాదును సర్దుబాటు చేసుకోవచ్చు. ముదురు నలుపు కోసం ఇండిగో పొడిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించండి. టీ పొడి కషాయాన్ని వేడి చేసి, కొద్దిగా చల్లారనివ్వండి. వేడి టీ కషాయాన్ని పొడి మిశ్రమంలో కొద్ది కొద్దిగా కలుపుతూ ఉండలు లేకుండా పేస్ట్‌లా తయారు చేసుకోండి. చివరగా, కొద్దిగా నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా లేదా కనీసం 8 గంటలు నానబెట్టండి. నానబెట్టడం వల్ల పదార్థాలన్నీ కలిసి హెన్నా రంగు బాగా విడుదల అవుతుంది. హెన్నా హెయిర్ ప్యాక్ ను ఎలా ఉపయోగించాలి: హెన్నా ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేసే ముందు మీ జుట్టును శుభ్రం చేసుకోండి. నూనె లేదా క్రీమ్ లేకుండా జుట్టు పొడిగా ఉండాలి. చేతులకు గ్లోవ్స్ వేసుకొని, బ్రష్ లేదా చేతితో హెన్నా పేస్ట్‌ను జుట్టు కుదుళ్ల నుండి చివర్ల వరకు బాగా పట్టించండి. జుట్టు మొత్తానికి సమానంగా అప్లై చేయాలి. హెన్నా ప్యాక్‌ను కనీసం 2-3 గంటలు జుట్టుపై ఆరనివ్వండి. మీరు రంగును బట్టి సమయాన్ని పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. గోరువెచ్చని నీటితో హెన్నాను శుభ్రం చేసుకోండి. షాంపూ ఉపయోగించకుండా నీటితో మాత్రమే కడగాలి. హెన్నా రంగు పూర్తిగా జుట్టుకు పట్టడానికి 24 గంటలు పడుతుంది, కాబట్టి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేయవచ్చు. ఈ సహజ పదార్థాలను ఉపయోగించి తయారుచేసిన హెన్నా హెయిర్ ప్యాక్ మీ జుట్టుకు సహజమైన నలుపు రంగును , మెరుపును అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన ఈ పద్ధతిని ప్రయత్నించడం మీ జుట్టు ఆరోగ్యానికి, అందానికి చాలా మంచిది. క్రమం తప్పకుండా ఈ హెన్నా ప్యాక్‌ను ఉపయోగించడం వల్ల, మీ జుట్టు ఆరోగ్యంగా, నల్లగా , మెరిసేలా ఉంటుంది.

## ఉచర్మ సౌందర్యాన్ని పెంచే కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలివే!

యవ్వనంగా ఉండాలని, అందంగా కనిపించాలని ఎవరు మాత్రం కోరుకోరు. ప్రతి ఒక్కరు చర్మ సౌందర్యంతో అందంగా ఉండాలని కోరుకుంటారు. అటువంటివారు చర్మ సౌందర్యానికి ఎటువంటి ఆహారాలు తీసుకోవాలో తెలుసుకోవాలి. మన చర్మం నివారింపును సంతరించుకోవాలంటే యవ్వనంగా కనిపించాలంటే చక్కని మెరుపును సొంతం చేసుకోవాలంటే కొల్లాజెన్ ఎంతో అవసరం. కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలు ఇది మన చర్మాన్ని వృద్ధాప్యం రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్యం రాకుండా అనేక సౌందర్య సాధనాలను మనం ఉపయోగిస్తాం కానీ వాటికంటే సమతుల్యమైన ఆహారం, కొల్లాజెన్ పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది. అటువంటి ఆహారాలలో కొన్ని ఆహారాలను మనం తెలుసుకుందాం. %ూశ్రీంశీ =ఝుూ% పాక్‌లో మారణహోమం: 20 మంది సైనికులు మృతి- ఇంటర్నెట్ బంద్? అవకాడో అవకాడో పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పుష్కలంగా ఉంటాయి. అధిక సల్ఫర్, జింక్ కూడా ఉంటాయి. ఇది కొల్లాజన్ విచ్ఛిన్నతను నివారించడంలో సహాయపడుతుంది మన స్కిన్ టోన్ ను నిర్వహిస్తుంది ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. డ్రై ఫ్రూట్స్ బాదంపప్పు, వాల్నట్, జీడిపప్పు, అవిసె గింజలు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడడానికి, కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో దోహదం చేస్తాయి. వీటిని నిత్యం మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే చర్మం ముడతలు రాకుండా ఉంటుంది. ఆకుకూరలు, బ్రోకలీ బచ్చలి కూర బ్రోకలీ వంటి క్లోరోఫిల్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల కొల్లాజెన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి చర్మం యొక్క స్థితిస్థాపకతను పెంచి ముడతలను నివారిస్తాయి. సిట్రస్ పండ్లు నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రో కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో సహాయం చేస్తుంది. ఇది కొల్లాజెన్ గ్రహించే శరీర సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది. టమాటాలు, గుడ్లు టమాటాలలో కూడా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మన చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతుంది. కొల్లాజన్ ఉత్పత్తికి ప్రోత్సాహాన్ని అందించి రక్షిస్తుంది. అంతేకాదు కోడిగుడ్లలో కూడా సల్ఫర్, ప్రోలిన్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతునిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని రక్షించడానికి దోహదం చేస్తాయి.




# మార్కెట్

## కొనుగోలుదారులకు షాక్.. పసిడి ధర మళ్లీ పెరిగింది..!

### తులం ఎంత పలుకుతుందంటే..?

పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ఇటీవల వరుసగా మూడురోజుల పాటు తగ్గుతూ వచ్చిన ధరలు మంగళవారం స్వల్పంగా పెరిగాయి. దేశ రాజధానిలో తులం బంగారం ధర రూ.88,790కి చేరింది. బంగారం ధరలను పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.40 పెరిగి తులానికి రూ.88,790కి పెరిగింది. ఇక 22 క్యారెట్స్ స్వర్ణం ధర సైతం రూ.40 పెరిగి రూ.80,390కి చేరింది. ఇక వెండి ధర రూ.350కి తగ్గి.. కిలో రూ.98,900కి చేరుకుంది. గ్లోబల్ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్స్‌కు 19.30 డాలర్లు పెరిగి 2,918.70కి చేరుకుంది. స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 0.82శాతం పెరిగి.. 2,912.43 డాలరకు చేరింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. డాలర్ ఇండెక్స్ బలహీనపడడంతో బంగారం ధరలు పెరిగాయన్నారు. యూఎస్‌లో సుంకాల ఆందోళనలు ఆర్థిక అనిశ్చితిని సూచిస్తున్నాయన్నారు. దాంతో సురక్షితమైన పెట్టుబడికావడంతో బంగారం కొనుగోళ్లు బలంగా ఉన్నాయన్నారు. ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు బుల్లిష్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. ఆసియా మార్కెట్‌లో కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ ఔన్స్‌కు 1.44శాతం పెరిగాయి. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. బులియన్ మార్కెట్ పెట్టుబడిదారులు ట్రంప్ సుంకాలను నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. సమీప భవిష్యత్‌లో సుంకాల యుద్ధం ఎలాంటి రూపాన్ని తీసుకుంటుందో అంచనా వేసేందుకు పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,200 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి రూ.87,490 పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ పుత్తడి రూ.80,200 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.87,490కి చేరింది. తెలంగాణలోని హైదరాబాద్‌తో పాటు ఏపీలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక వెండి ధర కిలోకు రూ.1,07,000 పలుకుతున్నది.

# అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

### దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి

### ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన



న్యూయార్క్ : అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

# రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



అమరావతి : రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు రృపిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నా రన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్- స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

### సమస్యలపై నిలదీస్తే అణచివేస్తారా?

### మీడియా సమావేశంలో మండిపడ్డ షర్మిల

విజయవాడ : అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని.. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని.. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. ంగన్‌వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని, హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల అన్నారు.

# రెండు బైక్‌లను ఢీకొన్న కర్నాటక బస్సు

### ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

కర్నూలు : కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరో బైక్‌పై వెళ్తున్నారు. ఈ రెండు ద్విచక్రవాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# పోలవరం ఎత్తును తగ్గించరాదు

### ఎత్తు తగ్గిస్తే స్టోరేజీ కెపాసిటీ తగ్గుతుంది

### లోక్‌సభలో ఎంపి గురుమూర్తి ప్రస్తావన

న్యూఢిల్లీ : పోలవరం ప్రాజెక్టు ఎత్తు .తగ్గింపు, బడ్జెట్ లో పోలవరంకు కేటాయించిన నిధులు, పెరిగిన పోలవరం ప్రాజెక్టు ఖర్చు, విద్యారంగం తదితర అంశాలపై వైఎస్సార్‌సీపీ తన గళం వినిపించింది. ఉభయ సభల్లోనూ వైఎస్సార్‌సీపీ ఎంపీలు కొన్ని కీలకాంశాలు లేవనెత్తారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ గురుమూర్తి.. లోక్‌సభలో మాట్లాడుతూ.. 'పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించారు. పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ 194 నుంచి కేవలం 115 టీఎంసీలకే పరిమితమవుతుంది. దీనివల్ల సాగునీరు, తాగు నీటికి , విద్యుత్తు ఉత్పత్తి పైన తీవ్ర ప్రభావం పడుతుంది. ఒరిజినల్ పోలవరం డ్యాం ఎత్తు ప్రకారమే నిర్మించాలన్నారు. ఇటీవలబడ్జెట్‌లో పోలవరంకు అరకొరగా రూ. 5936 కోట్లు మాత్రమే కేటాయించారు. పెరిగిన పోలవరం ఖర్చును ఎవరు భరిస్తారు?, పోలవరం సిఈఓ ఆఫీస్ ను ఏపీకి తరలించాలి. ఏపీలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతులు తీసుకుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం లేఖతో కడప మెడికల్ కాలేజీ పర్మిషన్ ను ఉపసంహరించారు. మౌలిక వసతులు లేవనే రాష్ట్ర ప్రభుత్వం లేఖతో ..మెడికల్ కాలేజీలకు పర్మిషన్ వెనక్కి తీసుకోవడం చరిత్రలో ఇదే తొలిసారి. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తారా లేదన్న అంశంపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కు సొంత గనులు ఇస్తారా లేదో చెప్పాలి. దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి. ఇప్పటివరకు ఈ హామీని నిలుపుకోకపోవడం ప్రజలను మోసం చేయడమే. అమరావతికి ఇచ్చే 15000 కోట్ల రూపాయలను ఎవరు చెల్లిస్తారు?, అమరావతి అప్పులను ఎవరు చెల్లిస్తారనేది స్పష్టం చేయాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. ÷రాజ్యసభలో విద్యాశాఖ పద్దులపై వైఎస్సార్‌సీపీ ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ.. ' వైఎస్ జగన్ హయాంలో ఏపీలో విద్యారంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. విద్యా దీవెన, విద్యా వసతి దీవెన కింద రూ. 73 వేల కోట్లు రూపాయిలు విద్యార్థుల కోసం ఖర్చు చేశారు. 45 వేల ప్రభుత్వ పాఠశాలలను నందనవనంగా తీర్చిదిద్దారు. దీన్ని చూసి ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేశాయి. కాలేజీ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది కాలేజీలో కేవలం డిగ్రీలు ఇచ్చే సంస్థలుగా మారిపోయాయి. ఎలాంటి నైపుణ్యాలు లేకుండా విద్యార్థులు బయటకు వస్తున్నారు' అని ఎంపీ గొల్ల బాబురావు స్పష్టం చేశారు.

# వైసిపి హయాంలో భారీగా భూ కుంభకోణాలు

### భూహక్కుల పునరుద్ధరణకు కేంద్రం చొరవ తీసుకోవాలి

### లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

న్యూఢిల్లీ : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా భూ కుంభకోణం చోటు చేసుకుందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు విమర్శించారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూ హక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం లోక్‌సభలో జీరో అవర్‌లో గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై ఆయన గళం విప్పి.. వాటిని ఎండగట్టారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్‌గా మార్చారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. అలాగే గత వైసీపీ పాలనలో.. కేంద్ర నిధుల దుర్వినియోగం పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్‌కు అనుమతి తెలపాలని కేంద్రానికి ఆయన కీలక సూచిన చేశారు. ఇక సరిహద్దు రాళ్లకు వైఎస్ జగన్ బొమ్మ వేయడం ద్వారా రూ.700 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. అలాగే అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదాహరణగా వివరించారు. మరోవైపు నకిలీ పత్రాలతో విశాఖ,తిరుపతి,చిత్తూరులో రూ.4,939కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారని విమర్శించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022లో మార్పులు చేయడం ద్వారా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన విధేయులకు వైసీపీ భూములు కట్టబెట్టిందని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో చోటు చేసుకున్న పలు అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరుపుతోంది. అందులోభాగంగా ఇప్పటికే పలు అవినీతి, అక్రమాలపై బహిర్గతం చేసింది. ఇక గత ప్రభుత్వ పాలనలో భూ కుంభకోణాలు మాత్రం లెక్కకు మిక్కిలిగా జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అందులో పార్టీకి చెందిన పలువురు కీలక నేతల పేర్లు సైతం వెలుగులోకి వచ్చాయి. ఇక జగన్ పాలనలో మూడు రాజధానుల ప్రకటన చేసి.. మూడు ప్రాంతాల్లో అభివృద్ధి అంటూ కీలక ప్రకటన అయితే నాటి సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేశారు. ÷నీ వాటి కోసం ఆయన చేపట్టిన చర్యలు అయితే ఏమి లేవన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఉత్తరాంధ్రలో సైతం భారీగా భూములను ఆ పార్టీ నాయకులు ఆక్రమించుకొన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తరహా ఆరోపణలు నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వలో జరిగిన భూ కుంభకోణాలను బట్టబయలు చేయాలంటూ శ్రీకృష్ణదేవరాయులు కేంద్రాన్ని కోరారు.

# ఈ 20లోగా ఐగాట్ కర్మయోగి కోర్సులను పూర్తి

### స్వీయ అభ్యసనంతో సమర్థవంతంగా విధుల నిర్వహణ

### అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

విజయవాడ : ఆధునికతకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించాలన్నా.. భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యసన అవసరమని.. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్‌లైన్ కోర్సులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. ఏపీఎస్డీపీఎస్ సీనియర్ సలహాదారు ఎం.వెంకటేశ్వరస్వామితో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ఇటీవల మూడు కోర్సులను పూర్తిచేయడం జరిగిందని.. జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఈ కోర్సులను పూర్తిచేయాలన్నారు.మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కూడా ఈ కోర్సులు పూర్తిచేయొచ్చని తెలిపారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మయోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్‌లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సుల వివరాలను వెంకటేశ్వరస్వామి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ మూడు కోర్సులను 90 నిమిషాల వ్యవధిలో చాలా తేలిగ్గా పూర్తిచేయడం ద్వారా కర్మ పాయింట్లు సాధించవచ్చని, ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యా÷-జడెట్స్, రివార్డులు, సర్టిఫికేట్లతో పాటు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందని వివరించారు. ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావు మార్గనిర్దేశకత్వరతో కోర్సుల పూర్తికి ఉద్యోగులకు సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

# జగన్ పాలనలో వ్యవసాయానికి పెద్దపీట

### రైతులను అన్ని విధాలా ఆదుకున్నాం

### మండలిలో వ్యవసాయపై చర్చలో బొత్స, వరుదు కళ్యాణి

అమరావతి : గతంలో మా ప్రభుత్వంలో అనుసరించిన వ్యవసాయ విధానాలను నీతి ఆయోగ్ కూడా ప్రశంసించిందని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. విపత్తు వస్తే సీజన్ ముగిసేలోపు పరిహారం అందించామన్నారు. విత్తనాలు, ఎరువులు రైతుల వద్దకే తీసుకెళ్లి అందించాం.. మేం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మేలు చేశాం.. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి సివిల్ సప్లై డిపా÷-టం÷-మెంట్ చెల్లించాల్సిన బకాయిలు 5286 కోట్ల రూపాయలు అని మాజీ మంత్రి బొత్స అన్నారు. శాసనమండలిలో వ్యవసాయ సంక్షోభంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.. గత ప్రభుత్వంలో రైతులను సకాలంలో ఆదుకున్నాం అని అన్నారు. ఇక, వైసీపీ కార్యకర్తలు ఆత్మహత్య చేసుకుంటే రైతుల పేరుతో డబ్బులు తీసుకున్నారనడం కరెక్ట్ కాదు అని ఎమ్మెల్సీ బొత్స. ఇలా మాట్లాడటం రైతులను అవమానపరచడమే.. అధికారుల దగ్గర ఆత్మహత్యలు చేసుకున్న రైతుల లెక్కలు ఉన్నాయి.. మీ హయంలో పెండింగ్ లో ఉన్న చెల్లింపులు కూడా మేం వచ్చాక చేశాం.. ఆ లెక్కలు కూడా మా దగ్గర ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతులకు మేలు జరగాలి అని బొత్స సత్యనారాయణ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ. 20 వేలు ఇవ్వకుండా ఇప్పుడు మాట మార్చడంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కేంద్రం ఇచ్చే నిధులతో కలిపే అనడం కచ్చితంగా రైతును మోసం చేయడమేని వరుదు కళ్యాణి ఆక్షేపించారు. మంత్రి అచ్చెన్నాయుడి వ్యాఖ్యలు తీవ్ర నిరాశను కల్గించాయి. పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు కేంద్ర సాయంతో కలిపి రూ. 20 వేలు అంటున్నారు. మండలి సాక్షిగా రైతుకు వెన్నుపోటు పొడిచారు. ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. అన్నమో రామచంద్రా అనే పరిస్థితిని రైతుకు తీసుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగలా సాగిందన్నారు. కూటమి పాలనలో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. గత ప్రభుత్వం పాలనలో నాణ్యమైన విత్తనాలు అందించారు. కూటమి పాలనలో నాణ్యమైన విత్తనాలే దొరకలేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. కరువు సాయం లేదు.. క్రాప్ ఇన్సూరెన్స్ లేదు. మిర్చికి గతంలో రూ. 21 వేలకు పైగా మద్దతు ధర ఉంది. వైఎస్ జగన్ మిర్చి యార్డ్ ను సందర్శించే వరకూ ఈ ప్రభుత్వంలో కదిలిక రాలేదు. కూటమి ప్రభుత్వం చేసే సమీక్షలు రైతుకి మేలు చేయడానికా?.. కాలక్షేపానికా?' అని ప్రశ్నించారు. రూ. 8కి టమోటా కొంటామని చెప్పారు.. ఇప్పటివరకూ ఒక్క కిలో టమోటా అయినా ప్రభుత్వం కొనుగోలు చేసిందా? అని నిలదీశారు.

# టిటిడి అన్నప్రసాద ట్రస్ట్‌కు భారీ స్పందన

### 2200 కోట్లు దాటిన విరాళాల మొత్తం

తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు రూ.2,200 కోట్లు దాటాయని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. 1985లో తిరుమలలో అన్నదాన పథకాన్ని నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించారు. 2014లో శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్‌గా తితిదే పేరు మార్చింది. నాడు 2వేల మందితో ప్రారంభమై .. ప్రస్తుతం రోజుకు లక్ష మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసే స్థాయికి ట్రస్ట్ అభివృద్ధి చెందింది. ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాదాపు 9.7లక్షల మంది దాతలు ఉన్నారు. వీరిలో రూ.కోటి.. అంతకంటే ఎక్కువ మొత్తం విరాళాలు ఇచ్చిన దాతల సంఖ్య 139. తిరుమలలో ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలు. కాగా.. ఇప్పటి వరకు 249 మంది దాతలు రూ.44లక్షల చొప్పున విరాళం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరుమలలో అన్న ప్రసాదంపై తితిదే ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు మరింత రుచిగా, శుచిగా అన్న ప్రసాదం వితరణ చేస్తున్నాం. భోజనం మెనూలో వడలను కూడా వడ్డిస్తున్నారు. తితిదే అందిస్తోన్న అన్నప్రసాదంపై భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని బీఆర్ నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# ఆడుదాం ఆంధ్రాపై ఎసిబి విచారణ

### నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు

అమరావతి : వైసీపీ హయాంలో నిర్వహించినటువంటి ఆడుదాం ఆంధ్రాపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఎసిబి విచారణకు ఏపీ సర్కార్ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జరిగిన అవకతవకలు, ఆరోపణలన్నింటిపై కూడా సమగ్ర విచారణ జరుగబోతోంది. ఏపీలో ఎన్నికలకు ముందు యువ ఓటర్లను టార్గెట్ చేస్తూ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం కింద దాదాపు రూ.119 కోట్లలో 45 రోజుల్లోనే ఖర్చు చేశారు. దీనికి సంబంధించి సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రశ్నించగా.. దానికి క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కేవలం 45 రోజుల్లో రూ.119 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కేవలం రూ.119 కోట్లే కాదు అంతకుమించి దీంతో కుంభకోణం జరిగిందిని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దాదాపు రూ.400 కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని, కేవలం రూ.119 కోట్లకు సంబంధించి ఆడుదాం ఆంధ్ర ఖర్చు మాత్రమే కాదు జిల్లా ఫండ్స్ కూడా దీనికి పూర్తి స్థాయిలో ఖర్చు చేశారనే అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ స్కామ్‌పై సమగ్రమైన విచారణ జరపించాలని ఎమ్మెల్యేలు గౌతు శిరీష, భూమా అఖిలప్రియ కోరారు. ÷ఖనిపై వెంటనే స్పందించిన సర్కార్ ఆడుదాం ఆంధ్రాలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏసీబీ విచారణ చేసి ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తారని సమాచారం. ఆడుదాం ఆంధ్రాలో అనే కార్యక్రమం పెట్టి భారీ ఎత్తు ఖర్చుల చేశారని, అంతే కాకుండా క్రీడాకారులను అపహాస్యం చేశారని, ఎన్నికలకు ముందు యువతను ప్రలోభపెట్టే విధంగా ఈ క్రీడా సంబరం నిర్వహించారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ముగింపు కార్యక్రమానికి రెండు కోట్లు కేటాయించి.. తర్వాత ఆఖరి నిమిషానికి మరో మూడు కోట్లు పెంచినప్పటికీ కూడా ముఖ్యమంత్రి ఆ కార్యక్రమానికి హాజరుకాలేదని తెలుస్తోంది. వ్యవహారంలో కేవలం 45 రోజుల్లో విలువైన ప్రజాధనాన్ని పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారని అనే అనుమానాలను శాసనసభలో సభ్యులు వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణకు మంత్రి కూడా సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఆడుదాం ఆంధ్రాలో భారీ ఎత్తున ఖర్చు చేశారని, కిట్ల రూపంలో నాశిరకమైన సరుకులను కొనుగోలు చేసి కమిషన్లు కొల్లగొట్టారనే అనుమానాలు ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా పనిచేసిన రోజాపై కూడా అనేక అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏసీబీ రిపోర్టు వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# సంక్షేమ పథకాలతో సొంత ప్రచారం

### బెల్టులు, స్కూలు బ్యాగులపైనా జగన్ బొమ్మలు


### అసెంబ్లీలో లోకేశ్ వెల్లడి

అమరావతి : సంక్షేమ పథకాలను మాజీ సీఎం జగన్ సొంత ప్రచారానికి వినియోగించుకున్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సభలో లోకేశ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలు, బెల్టులు, స్కూల్ బ్యాగులు.. ఇలా అన్నింటిపైనా జగన్ ఫొటోలు ప్రచురించారని మండిపడ్డారు. జగన్, వైకాపాపై లోకేశ్ వ్యాంగ్యాస్త్రాలు సంధించి.. సభలో నవ్వులు పూయించారు. గత ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని మంత్రి లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలో 100 మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలల సంఖ్య 550 కంటే ఎక్కువగా ఉందన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేతకానితనం కారణంగా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో పదో తరగతి ఉత్తీర్ణతలో రాష్ట్రం 2 నుంచి 14వ స్థానానికి పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రాపవుట్‌లపై దృష్టి సారించిందని లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వం 1000 పాఠశాలల్లో సీబీఎస్‌ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆడంబరంగా చెప్పింది. కానీ, అందుకు తగినట్లు పాఠశాలలు, ఉపాధ్యాయులను మాత్రం సిద్ధం చేయలేదు. సరైన కార్యాచరణ లేకుండా సీబీఎస్‌ఈ విధానాన్ని తీసుకురావడంతో అనుత్తీర్ణత శాతం పెరిగింది. అదే తీరుతో అనాలోచిత నిర్ణయంతో ఐటీ సిలబస్ ప్రవేశపెట్టారు. ఐబీ సిలబస్‌పై అధ్యయనం కోసమే రూ.5 కోట్లు ఖర్చు పెట్టారని లోకేశ్ పేర్కొన్నారు.

# పత్రికలకు ప్రకటనల్లో నిధుల దుర్వినియోగం

### అక్రమ చెల్లింపులపై విచారణకు మంత్రి పార్థసారథి హామీ

అమరావతి : గత ఐదేళ్లలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆరోపించారు. సాక్షి పత్రికకు రూ.400 కోట్లు ప్రకటనల రూపంలో అప్పనంగా చెల్లించారని చెప్పారు. వార్తా పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనలపై ఏపీ శాసన మండలిలో ఛైర్మన్ మోషేనురాజు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ దీనిపై విచారణకు సభాసంఘం వేయాలని మండలి ఛైర్మన్‌ను ఆయన కోరారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆ పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం వాలంటీర్లకు రూ.200 చొప్పున చెల్లించిందని చెప్పారు. అక్రమంగా జరిగిన ఈ చెల్లింపులపై విచారణ చేపడతామని.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు వరద బాధితులకు ఆర్థిక సాయంపై మండలిలో చర్చ జరిగింది. ప్రభుత్వానికి వైకాపా అధ్యక్షుడు జగన్ రూ.కోటి విరాళం ఇచ్చారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొనగా.. మంత్రి పార్థసారథి స్పందించారు. జగన్ ప్రభుత్వానికి విరాళం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేసేందుకు సిద్ధమని హోంమంత్రి అనిత ప్రకటించారు.





# రికార్డులు సృష్టిస్తున్న ఛావా

## బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు

విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్టులు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కి కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.







# దెబ్బకొట్టిన క్లైమాక్స్ సెంటిమెంట్

సూపర్ స్టార్ మహేష్ బాబుకి టాలీవుడ్‌లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. ఆయన సినిమాల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం మహేష్.. రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ సినిమా ఎలా ఉంటుంది, ఎన్ని సంచలనాలు సృష్టిస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు.అయితే తాజాగా మహేష్ మూవీ క్లైమాక్స్‌లకి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది. మహేష్ బాబు నటించిన బాబీ సినిమా కోసం రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. ఇప్పటి జనరేషన్ వాళ్లకి ఈ విషయం తెలియదు. మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ జంటగా శోభన్ దర్శకత్వంలో 2002లో బాబి సినిమా రూపొందింది. సినిమా మహేష్ నటించిన తొలి లవ్ స్టోరీ మూవీ కాగా, ఈ సినిమాకి మణిశర్మ మ్యూజిక్ అందించారు. ప్రకాష్ రాజ్, రఘువరన్, బ్రహ్మానందం, సునీల్, రవిబాబు ఇలా భారీ కాస్టింగ్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. 'టక్కరి దొంగ ' లాంటి కౌబాయ్ మూవీ తరువాత మహేష్ నుండి వచ్చిన ఈ మూవీపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయ్యాక ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారు. అందుకు కారణం క్లైమాక్స్ లో మొత్తం అందరూ చనిపోతారు. హీరో మహేష్ బాబు, హీరోయిన్ ఆర్తి అగర్వాల్ కూడా పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో సినిమా ఎండ్ అయిపోతోంది. అయితే ఇది మహేష్ ఫ్యాన్స్‌ని నిరాశకు చేసింది. పెద్ద గొడవ చేశారు. సెకండ్ షో సమయానికి డిజాస్టర్ అన్నారు. దాంతో ప్రొడక్షన్ టీం హడావుడిగా మరో చిన్న సీన్ షూట్ చేసి క్లైమాక్స్ మార్చేశారు. దాని ప్రకారం సినిమాలో ఆర్తి అగర్వాల్ తండ్రి ప్రకాష్ రాజ్ వచ్చి పోలీస్ కాల్పుల్లో గాయపడిన మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ ని హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్టు చూపిస్తారు. ఇక చివరికి ఇద్దరికి పెళ్లి చేసి శుభం కార్డ్ వేస్తారు. అలా చేసిన కూడా సినిమా రిజల్ట్ మారలేదు. ఈ సినిమా రిలీజ్ అయిన మూడు నెలల గ్యాప్‌లో ఒక్కడు చిత్రం రిలీజ్ అయి మహేష్ కెరియర్‌ని పూర్తిగా మార్చి వేసింది. ఫ్యాన్స్ కు 'ఒక్కడు ' ఫుల్ మీల్స్ పెట్టేసింది. ఆ సక్సెస్ తో 'బాబీ ' గాయాన్ని మర్చిపోయారు ప్రిన్స్ అభిమానులు.

# ఒడిషాలో నటి ప్రియాంక


## రాజమౌళి సినిమాపై సర్వత్రా చర్చలు

ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్ బాబు, రాజమౌళి సినిమా ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు.షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమాలోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



# మళ్లీ నటించేందుకు సిద్ధంగా నటి రంభ

అలనాటి నటి రంభ మరోమారు అలరించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే తెరంగేట్రం చేసేందుకు రెడీగా ఉన్నారు. 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. 'రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను' అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.



# సమంతతో మరోమారు నందిని మూవీ

స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రొడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ÷సినిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com